
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 249 విశాఖపట్నం, 19 జూలై 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## విశాఖ పార్లమెంటు పై పట్టు కొరకు కేంద్రం జీవీఎల్ ద్వారా మరో ముందడుగు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ యూజర్స్ కన్సల్టేటివ్ సభ్యునిగా బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహా రావుని నియమించడం ద్వారా విశాఖకు సంబందించిన మరో కీలకమైన బాధ్యతను కేంద్రం జీవీఎల్ కు అప్పగించింది.

కేంద్రం జీవీఎల్ ను విశాఖ లోక్ సభ నుండి పోటీ చేయించడానికి సంకల్పించి తదనుగుణంగా కొన్ని సంవత్సరాలుగా విశాఖ అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాల్లో ఆయనను భాగస్వామ్యం చేసింది.

వారణాసి నుండి రాజ్య సభ సభ్యునిగా ఎన్నిక అయినప్పటికీ గత కొన్ని సంవత్సరాలనుండి స్థిర నివాసాన్ని ఏర్పరచుకుని విశాఖపై పూర్తి దృష్టి సారించిన జీవీఎల్ కు విశాఖకు సంబంధించిన మరో కీలకమైన బాధ్యతను అప్పగించడం ద్వారా రాబోయే ఎన్నికలలో జీవీఎల్ అభ్యర్థిత్వాన్ని కేంద్రం మరోసారి నిర్ధారించింది.

ప్రధాని విశాఖకు ఆహ్వానించడం మొదలుకొని విశాఖలోని వివిధ ప్రతిష్టాత్మక పోర్టు, రైల్వే,స్టీలు ప్లాంట్ , హైవేలు వంటి అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థల మౌలిక అభివృద్ధి విషయమై పలువురు కేంద్రమంత్రులతో సమావేశాలు, స్థానిక అధికారులతో సమీక్షలు నిర్వహించడం ద్వారా విశాఖ పై పూర్తి పట్టు సాధించి కేంద్రం అప్పజెప్పిన బాధ్యతను జీవీఎల్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుండి బిజెపి తో సహా స్థానికంగా ఎనిమిదికి పైగా రాజ్యసభ సభ్యులు ఉన్నపటికీ ఈస్ట్ కోస్ట్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ సభ్యునిగా జీవీఎల్ ను విశాఖకు నియమించడం కేంద్రానికి జీవీఎల్ ను విశాఖ నుండి పోటీ చేయించడం పై గల ఆసక్తికి తార్కాణం (మిగతా 2లో)

## విపక్షాల కూటమి పేరును ప్రకటించిన ఖర్గే




**బెంగళూరు:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాజపాను ఉమ్మడిగా ఎదుర్కొనేందుకు విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. బెంగళూరు వేదికగా ప్రతిపక్ష నేతల భేటీ మంగళవారం కొనసాగుతోంది. ఈ సమావేశంలో విపక్షాల కూటమికి I-N-D-I-A అనే పేరును నిర్ణయించారు. ప్రతిపక్షాల ఫ్రంట్‌కు ఇకపై 'భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి'గా నామకరణం చేసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధికారికంగా వెల్లడించారు.

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను ఓడించడమే లక్ష్యంగా కంకణం కట్టుకున్న విపక్షాలు రెండో విడతగా బెంగళూరులో భేటీ అయ్యాయి. సోమవారం సాయంత్రం ఈ భేటీ ప్రారంభమవ్వగా.. మంగళవారం కీలక అంశాలపై నేతలు చర్చలు చేపట్టారు. ఇందులో ఒకటైన 'కూటమి పేరు'పై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ క్రమంలోనే ఐదారు పేర్లను నేతలు పరిశీలించారు.

అయితే, కూటమి పేరులో ఫ్రంట్ అనే పదం ఉండకూడదని కొన్ని పార్టీలు సూచించినట్లు సమాచారం. దీంతో I-N-D-I-A అనే పేరును ప్రతిపాదించగా.. అత్యధిక పార్టీల నేతలు ఏకీభవించాయి. ఈ పేరును కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపాదించినట్లు ఖర్గే తెలిపారు. నేటి భేటీలో కనీస ఉమ్మడి కార్యక్రమ (సీఎంపీ) రూపకల్పనకు ఒక ఉప సంఘాన్ని నియమించడం, కూటమికి సంబంధించిన అంశాలపై సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే వ్యవస్థను రూపొందించడం వంటివాటిపై చర్చించారు.

రెండో రోజు సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు (మిగతా 2లో)

## జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు 'ఇంటి ఇంటికి ఓటరు సర్వే

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణలో మార్పులకు, చేర్పులు కు సంబంధించిన డేటా పూర్తిస్థాయిలో, పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల సిబ్బందితో ఇంటి ఇంటికి ఓటరు సర్వే కార్యక్రమం, ఓటరు జాబితా సవరణ-2024 అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో ఎన్నికల అధికారులందరూ పూర్తి బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా పారదర్శకంగా తయారు చేసేందుకు జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు 'ఇంటి ఇంటికి ఓటరు సర్వే ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కొరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్వో) క్షేత్రస్థాయిలో ఇంటి ఇంటికి పర్యటిస్తారన్నారు. ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలకు సంబంధించిన వివరాలను బీఎల్వోలు సేకరిస్తారన్నారు. అలాగే ఒక్కో ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు, స్థానికంగా ఎంత మంది ఉన్నారు. (మిగతా 2లో)



## ముఖ్యమంత్రి ఎవరన్నది కాదు జగన్‌ని గద్దెదించడమే లక్ష్యం

**న్యూఢిల్లీ:** వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేసే అవకాశం ఉందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఢిల్లీలో జాతీయ మీడియాతో జనసేనాని మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వాన్ని సాగనంపడానికి అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కూటమిలో ముఖ్యమంత్రి ఎవరన్నది ఎన్నికల ఫలితాల్లో బలాబలాలను బట్టి నిర్ణయం ఉంటుందన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని స్పష్టం (మిగతా 2లో)



## 21న 'ఒక్కడే వీరుడు' అంతర్జాతీయ స్థాయిలో విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్రను 'ఒక్కడే వీరుడు- అల్లూరి సీతారామరాజు' చిత్రాన్ని రూపొందించడం జరిగిందని, ఆ చిత్రం ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ స్థాయిలో విడుదలవుతున్నదని చిత్ర నిర్మాత జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక సభ్యులు రాజాసాగి సత్యనారాయణరాజు (కురపల్లి బాబు) అన్నారు. మంగళవారం స్థానిక దాబా గార్డెన్స్ లోని విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనగాదేవి మూవీస్ పేరున చిత్ర నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి తొలిగా 'ఒక్కడే వీరుడు - అల్లూరి సీతారామరాజు' చిత్రాన్ని నిర్మించడం జరిగిందని ముందుగా అల్లూరి పేరున సినిమా తీయడానికి ఒక కారణం ఉందని, అల్లూరి జన్మించిన పాండ్రంగి గ్రామంలోనే నేను జన్మించి అక్కడ ప్రాంతంలోనే నివాసం ఉంటున్నానని, అందువల్ల తొలుతగా అల్లూరి సీతారామరాజు చరిత్రను చిత్రంగా తీయడం జరిగిందని నిర్మాత రాజాసాగి సత్యనారాయణరాజు అన్నారు. జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చరిత్రలో ఎన్నో కట్టుకథలు చోటుచేసుకున్నాయని, ఆ చరిత్రపై పూర్తిగా పరిశోధన జరగవలసి ఉందని అన్నారు. నిర్మాత రాజాసాగి సత్యనారాయణరాజు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారని అల్లూరి జన్మించిన పాండ్రంగిలో జన్మించి అదే ప్రాంతంలో నివాసం ఉండటం వల్ల అల్లూరి మీద ఉన్న గౌరవం, భక్తి ఉండటం వల్ల అల్లూరి వాస్తవ చరిత్రకు దగ్గరగా చిత్రాన్ని తీయడం జరిగిందని (మిగతా 2లో)

## చిరు వ్యాపారుల ముఖాల్లో చిరునవ్వు .. జగనన్న తోడు : సీఎం




వైయస్ జగన్మోహన్ రెడ్డి చిరు వ్యాపారులకు పెట్టుబడి స్వయంగా వడ్డీలేని రుణాలను అందించే కార్యక్రమం అయిన జగనన్న తోడు పథకంలో భాగంగా నేడు లబ్దిదారులకు ఖాతాలో నగదును జమ చేశారు సీఎం జగన్ . తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగనన్న తోడు నిధులను విడుదల చేసిన ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మొత్తం 5,10,412 మంది లబ్దిదారులకు 560.73 కోట్ల రూపాయల లబ్దిని చేకూర్చినట్టు వెల్లడించారు.

చిరు వ్యాపారులకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే జగనన్న తోడు పథకాన్ని ప్రారంభించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కింద చిరు వ్యాపారులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా పదివేల రూపాయలు అందజేయడంతో పాటు, తీసుకున్న రుణానికి ప్రతినెల చెల్లించే మొత్తంలో రుణంపై అయ్యే వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని జగన్ పేర్కొన్నారు.

ఈ పథకం ద్వారా లబ్ది పొందే వారిలో దాదాపు 85 శాతం మహిళలే ఉండడం గమనార్హం అని ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వెల్లడించారు. సంక్షేమ పథకాల విషయంలో దేశం మొత్తం నెంబర్లు ఒక విధంగా ఉంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని సంక్షేమ పథకాల లబ్ధిదారుల నెంబర్లు దేశం మొత్తం కంటే ఎక్కువగా ఉండటం ఒక అరుదైన ఘటన అని సీఎం జగన్ పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత వరుసగా నాలుగో ఏడాదిలో కూడా జగనన్న తోడు నిధులు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించి, ఈ పథకం సక్సెస్ అవడానికి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులకు పథకం యొక్క ప్రయోజనాలను అందజేస్తున్న వార్డు, సచివాలయం మెంబర్లకు వాలంటీర్లకు,మెప్మా, సెర్ప్ అధికారులకు సీఎం జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సమిష్టి కృషితోనే (మిగతా 2లో)

## ఒకరి కష్ట సుఖాలు మరొకరు పంచుకున్నాం..!



భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి, ఐక్యత భావం పెంపొదిస్తు ఒకరి కష్టసుఖాలు మరొకరు తెలుసుకుంటూ మనసు విప్పి మాట్లాడుకునే విధంగా అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు చేసిన "టిఫిన్ పే చర్చ" కార్యక్రమం విజయవంతం అయ్యిందని షాద్ నగర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ డాక్టర్ టి. విజయ్ కుమార్ స్పష్టం చేశారు. బీజేపీ నియోజక వర్గ టిఫిన్ డబ్బాఇష్టాగోష్ఠి కార్యక్రమం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్ కుమార్ అధ్యక్షతన ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట భవాని మాత దేవాలయ ఆవరణలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తల వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కమ్మరి భూపాల్ చారి, జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా, రాష్ట్ర యువ నాయకులు (మిగతా 2లో)

## మార్గదర్శి కేసు.. ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ




మార్గదర్శి చిట్ ఫండ్ కేసులో ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. చిట్ లను రద్దు చేస్తూ చిట్ రిజిస్ట్రార్ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. చిట్ లు చెల్లవంటూ చిట్ రిజిస్ట్రార్ ఇచ్చిన ఉత్తర్వులపై ముగ్గురు ఖాతాదారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. మార్గదర్శి తరపున సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా, ఖాతాదారుల తరపున న్యాయవాదులు పోసాని వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి శ్రీనివాస్, ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ సుబ్రహ్మణ్యం వాదనలు వినిపించారు.

చిట్ లకు డిపాజిట్లు సేకరించి చిట్ రిజిస్ట్రార్ నుంచి అనుమతి తీసుకున్న తర్వాతే చిట్లు ప్రారంభమయ్యాయని ఖాతాదారుల తరపు న్యాయవాది (మిగతా 2లో)

## నలుగురు టెర్రరిస్టులను కాల్చి చంపిన సైన్యం

### దక్షిణ కశ్మీర్ లో కొనసాగుతున్న దాడులు



జమ్మూకశ్మీర్ లోని పూంచ్ సెక్టార్ లో నలుగురు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను భద్రతాబలగాలు కాల్చి చంపాయి. ఇండియన్ ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్ లో ముష్కరులు హతమయ్యారు.

ఆపరేషన్ ప్రారంభమయింది. ఆపరేషన్ లో డ్రోన్లతో పాటు, రాత్రి నిఘా పరికరా లను కూడా వినియోగించారు. ఈ తెల్లవారుజామున ఎన్ కౌంటర్ మళ్లీ ప్రారంభమయిందని... భద్రతాబలగాలు, టెర్రరిస్టుల మధ్య హెూరాహెూరా కాల్పులు జరిగాయని ఆర్మీ అధికారులు తెలిపారు. చనిపోయిన టెర్రరిస్టులను గుర్తించాల్సి ఉందని చెప్పారు.

మరోవైపు దక్షిణ కశ్మీర్ లోని కుల్గాం, సోపియాన్, అనంతనాగ్ తదితర ప్రాంతాల్లో యాంటీ టెర్రర్ రెయిడ్స్ కొనసాగతున్నాయి. ఒక బ్యాంకు ఏటీఎం గార్డు హత్యకు గురైన నేపథ్యంలో ఈ దాడులను ఎస్ఐఏ (స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) నిర్వహిస్తోంది.

వి-శాఖ సమాచారమ్

బుధవారం 19-07-2023

# పబ్జీ ప్రేమ ఉత్తిదేనా.. ఆమె పాక్ ఏజెంటా?



దిల్లీ: పబ్జీ ఆడుతూ.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సచిన్ మీనా అనే యువకుడి ప్రేమలో పడి నలుగురు పిల్లలతో కలిసి భారత్‌లో అక్రమంగా ప్రవేశించి నివాసముంటున్న పాకిస్థాన్ మహిళ సీమా గులాం హైదర్‌ను ఉత్తర్‌ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళంపోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఈ విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ నుంచి నేపాల్ మీదుగా భారత్‌లోకి ప్రవేశించిన తర్వాత సీమా ముందుగా సంప్రదించింది సచిన్ మీనాను కాదని విచారణలో తేలింది. ఆమెకు దిల్లీలో మరికొంతమందితో పరిచయం ఉన్నట్లు ఏటీఎస్ అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ఏటీఎస్ అధికారుల అడిగే ప్రతి ప్రశ్నకు సీమా ఆచితూచి సమాధానాలు చెబుతున్నట్లు సమాచారం.

నిన్నటి విచారణ తర్వాత సీమా హైదర్ చాలా తెలివిగా వ్యవహరిస్తోందని, ఆమె నుంచి ముఖ్యమైన విషయాలకు సమాధానాలు రాబట్టడం సులువేం కాదని ఏటీఎస్ అధికారులు నిర్ధారణకు వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విచారణ సమయంలో సీమా ఆంగ్ల పరిజ్ఞానం సైతం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసిందట. మరోవైపు, సీమా హైదర్ ఏజెంట్ అని, ఆమెను పాకిస్థాన్‌కు తిరిగి పంపాలని గుర్తుతెలియని వ్యక్తులు ముంబయి పోలీసులకు మెసేజ్ పంపారు. ఈ బెదిరింపు మెసేజ్‌పై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అంతకముందు సీమా దిల్లీ పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా ఆమెను అరెస్టు చేసినట్లు నోయిడా పోలీసులు తెలిపారు. వీసా లేకుండా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి నివాసం ఉంటున్నందుకు నోయిడా పోలీసులు కొద్దిరోజుల క్రితం సీమాను అరెస్టు చేశారు. ఆమెకు ఆశ్రయం కల్పించినందుకు సచిన్‌తోపాటు అతడి తండ్రిని కూడా అరెస్టు చేశారు. అనంతరం వారికి బెయిలు లభించింది. ఈ నేపథ్యంలో వారి ముగ్గురిని యూపీ ఏటీఎస్ పోలీసులు ప్రశ్నిస్తున్నారు. అయితే, సీమా మాత్రం తాను ఇప్పుడు పూర్తి హిందువుగా మారిపోయానని, తిరిగి పాక్‌కు వెళ్లబోనని చెబుతోంది. మరోవైపు సీమా హైదర్‌ను పాకిస్థాన్‌కు పంపించాలని ఆమె భర్త గులాం హైదర్ సైతం కోరాడు.

# కొడుకు జీవితం బాగుండాలని బస్సు కింద పడి చనిపోయిన తల్లి..!

తమిళనాడు: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయింది. ఈ 75 ఏళ్లలో మన దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారు. కానీ ఏం లాభం? 75 ఏళ్ల మన స్వతంత్ర భారతంలో చదువుకోవడానికి ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి. ఉచిత విద్య అందిస్తున్నామని ప్రభుత్వాలు ఎంత గొప్పగా చెప్పుకుంటున్న నాణ్యమైన విద్య కోసం కార్పొరేట్ విద్యా సంస్థలకు నోట్ల కట్టలు కుమ్మరించక తప్పడం లేదు. మధ్య తరగతి ప్రజలు తమ పిల్లలను చదివించుకోవడానికి నానా తిప్పలు పడాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే తన పిల్లలను చదివించుకోవడానికి ఓ తల్లి తీసుకున్న నిర్ణయం గుండె తరుక్కుపోయేలా చేసింది. ఇన్నాళు మనం తల్లి ప్రేమను చాటి చెప్పే ఎన్నో ఘటనలు చూశాం. కానీ ఈ తల్లి ప్రేమ వాటన్నింటిని మించిపోయింది. కన్న కొడుకు చదువు కోసం, బంగారు భవిష్యత్ కోసం ఈ తల్లి ఏకంగా తన ప్రాణాన్నే పణంగా పెట్టింది. కొడుకుకు నాణ్యమైన విద్యను అందేలా చూసేందుకు ఓ తల్లి ప్రాణం తీసుకునే దుస్థితి రావడం మన దేశానికే సిగ్గు చేటుగా నిలిచింది.

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తమిళనాడులోని సేలంలో రెండవ అగ్రహారం వీధిలో పాపాతి అనే మహిళ నివసిస్తుంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. 18 సంవత్సరాల క్రితమే భర్తతో విడిపోయిన పాపాతి అప్పటి నుంచి పిల్లలను తానే పెంచి పెద్ద చేసింది. 46 ఏళ్ల పాపాతి స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తుంది. ఆమెకు నెలకు రూ.10 వేలు జీతం అందుతుంది. ఆ జీతంతోనే కుటుంబాన్ని పోషించుకుంటూ పిల్లలను చదివించుకుంటుంది. ప్రస్తుతం కూతురు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతుండగా.. కొడుకు ఓ ప్రైవేట్ కళాశాలలో డిప్లొమా చదువుతున్నాడు.

ఇలా హాయిగా గడిచిపోతున్న వారి జీవితంలో ప్రైవేట్ కళాశాల ఫీజుల రూపంలో పెను ప్రమాదం ముంచుకొచ్చింది. కొడుకు కళాశాల ఫీజ్ కట్టడానికి రూ.45 వేలు అవసరమయ్యాయి. రూ.10 వేల జీతంతోనే ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న పాపాతికి ఒకే సారి 45 వేల రూపాయలు తీసుకురావడం తలకు మించిన భారంగా మారిపోయింది. కళాశాల ఫీజు కట్టకుంటే కొడుకు చదువు ఆగిపోయే ప్రమాదం ఉండడంతో తనలో తానే తీవ్ర ఆవేదనకు గురైంది. తాను పడిన కష్టాలు తన పిల్లలు పడడానికి వీల్లేదని, ఎట్టి పరిస్థితుల్లో చదువు మధ్యలో ఆగకూడదని భావించింది. ఎలాగైనా కళాశాల ఫీజు కట్టాలనే ఉద్దేశంతో తెలిసిన వారందరినీ అప్పు అడిగింది. కానీ ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీనికి తోడు ఇప్పటికే ఉన్న అప్పులు పెరిగిపోవడం, తన కుమార్తె వివాహం చేసే భారం కూడా ఉండడంతో పాపాతి తనలో తానే కుమిలిపోయింది. ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తూ చనిపోతే ప్రభుత్వం రూ.45 వేలు నష్టపరిహారం చెల్లిస్తుందని ఆమెకు ఎవరో చెప్పారు.

దీంతో పాపాతి ఒక ఉపాయం ఆలోచించింది. "నేను బస్సు కింద పడిపోయి చనిపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. దాంతో నా కొడుకు కళాశాల ఫీజు కట్టి చదువుకుంటాడు. నా ప్రాణం పోయినా పర్వాలేదు. కానీ నా పిల్లల చదువు ఆగకూడదు" అని నిర్ణయించుకుంది. దీంతో జూన్ 18న బస్సు కింద పడి చనిపోయింది. పాపాతి బస్సు కింద పడిన వీడియో సీసీ కెమెరాల్లో రికార్డులైంది. ఈ వీడియోను ఓ వ్యక్తి ట్విట్టర్‌లో అప్‌లోడ్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో కనిపిస్తున్న దాని ప్రకారం సదరు మహిళ రోడ్డుకు ఒక వైపుగా నడుచుకుంటూ వెళ్తోంది. ఇంతలోనే ఒక బస్సు వేగంగా అటుగా వచ్చింది. వెంటనే ఆ బస్సుకు అడ్డుగా ఆమె వెళ్లింది. దీంతో బస్సు వేగంగా ఢీకొట్టింది. ఆ ఘటనతో బస్సు డ్రైవర్ కూడా బస్సునే అక్కడే ఆపేశాడు. బస్సు కింద పడిన మహిళ అక్కడికక్కడే కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పాపాతి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిజానికి అంతకుముందే రెండు మూడు సార్లు పాపాతి వేరే వాహనాల కింద పడడానికి ప్రయత్నించింది. కానీ స్వల్ప గాయాలతో బయటపడింది.

ప్రమాదం అనంతరం సేలం టౌన్ పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని మొదట భావించారు. ఈ క్రమంలోనే డ్రైవర్‌పై ఐపీసీ సెక్షన్‌లు 279 (బహిరంగ మార్గంలో ర్యాష్ డ్రైవింగ్ లేదా రైడింగ్), 304 (ఎ) (నిర్లక్ష్యం వల్ల మరణానికి కారణం) కింద కేసు నమోదు చేశారు. కానీ ఆ తర్వాత విచారణలో అసలు నిజాలు తెలుసుకుని ఆశ్చర్యపోయారు. పాపాతి ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపోయారు. ఏది ఏమైనా ప్రైవేట్ కళాశాల ఫీజు కట్టలేక ఓ తల్లి ఆత్మహత్య చేసుకోవాల్సి రావడం మన దేశంలో విద్య ఎంత ఖరీదైన వ్యాపారంగా మారిందో కళ్లకు కట్టింది. బిడ్డల చదువు కోసం కన్న తల్లి ప్రాణం పోగొట్టుకోవాల్సిన పరిస్థితి రావడం శోచనీయం.

# హామీల అమలుకోరుతూ ఆశాల ధర్నా



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆశాలకు ధరల కనుగుణంగా 26వేలు వేతనం పెంచాలని, ఆన్ లైన్ వర్కులు ఆపాలని, మెటర్నిటీ లీవులు, ప్రభుత్వ సెలవులు ఆశాలకు అమలు చేయాలని, విధి నిర్వహణలో అధికారులు వేధింపులు నివారించాలని, ఎన్.సి.డి సర్వే ఆశాలకు సంబంధం లేదని ఉతర్యులు ఇవ్వాలని, 10లక్షల భీమా కల్పించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ కాకినాడ జిల్లా కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముట్టడి నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు జి బేబీరాణి, అధ్యక్ష, కార్యదర్శులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ, సిఐటి జిల్లా అధ్యక్షులు దువ్వ శేషుబాబ్జి మాట్లాడుతూ,

గతంలో ఆందోళనల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని కాబట్టే ఆశలు నిరంతరం పోరాడాల్సినటువంటి పరిస్థితికి జిల్లా అధికారులే కారణమని విమర్శించారు. ఆశాలు నిర్వహించాల్సిన విధులు ఏమిటో జబ్ చార్ట్ ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు చేయాల్సిన అన్ని పనులను ఆశలతో చేయించడం తగదన్నారు. 1000 పాపులేషన్ పరిధిలో ఒక ఆశా వర్కర్ ఉండాల్సింది పోయి ఐదువేల మంది ప్రజల మధ్యన ఒక ఆశాతో పని చేయిస్తూ గొడ్డుచాకిరీ చేస్తున్నారన్నారు. తుని ఆశా కార్యకర్తలకు నాలుగు నెలల వేతనం బకాయి పెడితే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ఫీల్డ్ లో తిరగాల్సిన ఆశా వర్కర్లను సచివాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చోబెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ రికార్డులు సైతం ఆశాల సొంత డబ్బులతో కొనాలని అధికారులు చెప్పడం కంటే సిగ్గుచేటైన పని మరొకటి లేదని విమర్శించారు. యు కొత్తపల్లి ప్రాంతంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం గ్రామాల్లో నిర్వహిస్తున్నప్పుడు ఆశయాల చేత టేబుల్స్, భోజనాలు, టిఫిన్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఒత్తిడి చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సమస్యలపై సమాధానం కోరుతూ ఆశాలు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోకి వెళ్లేందుకు సిద్ధపడడంతో డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రమేష్, ఏవో సూర్యచంద్ర, డి.పి.హెచ్.ఎన్.ఓ రమణమ్మ , డిసిఎం మణికుమారి బయటకివచ్చి ఆశాల డిమాండ్లపై స్పందిస్తూ ఆశాలకు జాబు చార్టు సాయంత్రంలోగా అందిస్తామని, లెప్పర్సి సర్వే మినహా ఆన్లైన్లో వర్కులు మీరు చేయాల్సిన పనిలేదని, సెల్ ఫోన్లు సాఫ్ట్వేర్ అప్డేట్ మేమే చేయిస్తామని, ఆశాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడే అధికారులపై చర్యలు తీసుకుంటామని, సచివాలయానికి ఆశాలకు సంబంధం లేదని, ఆశలు సచివాలయ రికార్డులో సంతకాలు చేయాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తల హక్కుల పోరాటాలకు ఆటంకాలు కల్పించాలానే ఆదేశాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి పంపలేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.లక్ష్మి, రాయుడు నాగలక్ష్మి, రమణమ్మ, జిల్లా కోశాధికారి నొక్కు లలిత, సహయ కార్యదర్శి ఎం.భారతి, గంగాభవాని, గ్రేసీ, రాజేశ్వరి, పద్మావతి, అనంతలక్ష్మి, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు నక్కెళ్ళ శ్రీనివాసు, షేక్ పద్మ, జిల్లా కోశాధికారి మలకా రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ ,ఎం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కర్కాటక సంక్రమణం

సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశి లోకి ప్రవేశించడాన్ని సంక్రమణం అని అంటారు. ఈ సంక్రమణం రోజును సంక్రాంతి అని పిలుస్తారు. ఒక ఏడాదిలో 12 సంక్రమణ రోజులు అంటే 12 సంక్రాంతులు ఉంటాయి. మన అందరం జరుపుకునే సంక్రాంతి మకర సంక్రాంతి. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రాంతిగా జరుపుకుంటారు.

సూర్యుడు మిథున రాశి నుండి కర్కాటక రాశిలోకి ప్రవేశించడాన్ని కర్కాటక సంక్రాంతి అని అంటారు. కర్కాటక సంక్రాంతిని కరక సంక్రాంతి అని , అయన సంక్రాంతి అని కూడా పిలుస్తారు. ఈ రోజు సూర్యుడు ఉత్తరాయనం నుండి దక్షిణాయనం లోకి ప్రవేశిస్తాడు కనుక అయన సంక్రాంతి అని పిలుస్తారు.

సంక్రాంతి రోజుని పితృ కర్మలు జరపటానికి , దాన , పుణ్య కార్యములకు అనువైనదిగా భావిస్తారు. సంక్రమణ సమయానికి కొద్దిగా ముందు లేక తర్వాత నిర్దిష్ట కాల వ్యవధి పాటు మాత్రమే ఈ పుణ్య కాలం ఉంటుంది.

కర్కాటక సంక్రమణానికి ముందు దాదాపు 12 గంటల (30 ఘటిల) ముందు నుండి సంక్రాంతి సమయం వరకు పుణ్యకాలంగా పరిగణిస్తారు. కర్కాటక సంక్రాంతి రోజున ఆ సమయంలో అన్న దానం , తిలాదానం , మరియు వస్త్ర దానం మంచి ఫలితాలనిస్తాయి. ఆ రోజు విష్ణు సహస్ర నామాన్ని పఠించటం , సూర్యున్ని ఆరాధించడం శుభకరం.

సౌరమానం పాటించే రాష్ట్రాలలో సంక్రాంతి రోజున కొత్త నెల మొదలవుతుంది. పశ్చిమ బెంగాల్ , తమిళనాడు , ఇంకా మరికొన్ని రాష్ట్రాలలో ఈ పద్ధతిని పాటిస్తున్నారు. సౌరమానం పాటించేవారికి కర్కాటక సంక్రాంతి తో సంవత్సరంలో నాలుగవ నెల మొదలవుతుంది. ఈ నెలను తమిళంలో ఆది మాసమని , మలయాళంలో కర్కాటక మాసమని , మరియు పశ్చిమ బెంగాల్ లో శ్రాబోన్ అని పిలుస్తారు.

# చిరు వ్యాపారులకు చేయూత జగనన్న తోడు



పాడేరు, (విశాఖ సమాచారమ్): జగనన్న తోడు చిరువ్యాపారులకు చేయూతగా : శ్రీ నిలుస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. జగనన్న తోడు 7 వ విడత కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి సి.ఎం. క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం ప్రారంభించారు. జగనన్న తోడు ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, డి ఆర్ ఓ, పి. అంబేద్కర్, డి. ఆర్ .డి. ఏ, పి. డి వి. మురళి, పలువురు లబ్దిదారులు కలెక్టర్ కార్యాలయం నుండి వీక్షించారు. జిల్లా వ్యాప్తంగా 7 వ విడతకు సంబంధించిన 10 వేల 159 మంది లబ్దిదారులకు రూ.10 కోట్ల 94 లక్షల 10వేల చెక్కును పంపిణీ చేసారు. 6 వ విడత జగనన్న తోడు రుణాలు పొంది సకాలంలో రుణాలు తిరిగి చెల్లించిన 2396 మంది లబ్దిదారులకు రూ.5 లక్షల 27వేల 330 లు వడ్డీ చెల్లింపు చెక్కును లబ్దిదారులకు అ. జిల్లా కలెక్టర్ లబ్దిదారులతో మాట్లాడుతూ జగనన్న తోడు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చిరువ్యాపారాలలో పెట్టుబడికి వినియోగించుకుని చెందాలని సూచించారు. సూచించారు. ఆర్థికంగా అభివృద్ధి ఈ కార్యక్రమంలో వెలుగు డిపిఎం ఎస్. వైకుంఠరావు, వెలుగు సిబ్బంది, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లోని రైలు ప్రయాణికులకు శుభవార్త



హైదరాబాద్: సుదూర ప్రాంతాలకు వెళ్లే పలు ముఖ్యమైన రైళ్లను తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ముఖ్యమైన స్టేషన్లలో ఆపాలంటూ దీర్ఘకాలంగా రెండు రాష్ట్రాల ప్రజలు చేస్తున్న డిమాండ్లపై రైల్వే మంత్రిత్వశాఖ సానుకూలంగా స్పందించింది. తనకు వచ్చిన డిమాండ్లపై కిషన్‌రెడ్డి .. కొద్ది రోజుల కిందటే రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఆయా స్టేషన్లలో వివిధ ముఖ్యమైన రైళ్లను ఆపడం ద్వారా ప్రజలకు కలిగే సౌకర్యం గురించి వివరించారు.

దీనిపై అధికారులతో మాట్లాడిన రైల్వే మంత్రి.. ఈ డిమాండ్లకు అంగీకరిస్తూ ఆయా రైల్వే స్టేషన్లలో వివిధ ప్రధానమైన రైళ్లను ఆపనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలోని బెల్లంపల్లి, సిర్పూర్-కాగజ్‌నగర్, మహబూబ్‌నగర్, షాద్‌నగర్, గద్వాల్ రైల్వే స్టేషన్లలో, ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్ల, నడికుడి, సత్తెనపల్లి, డోర్నకల్, బొబ్బిలి, దువ్వాడ, పీలేరు స్టేషన్లలలో వివిధ రైళ్లను ఆపనున్నట్టు రైల్వేశాఖ వెల్లడించింది.

# మహిళల ఆర్థిక సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసిపి ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ వై వి సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చంద్రబాబు నాయుడు మహిళలను మోసం చేశారని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించిన రీతిలో ఉందని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు డ్వాక్రా వ్యవస్థను ప్రవేశపెట్టారని మహిళా సాధికారత కోసం మహిళలు ఆర్థిక పురోభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే నైబర్ ఫుడ్ మురుకు వాడల అభివృద్ధి కోసం కమిటీలు ఏర్పాటు చేసి మహిళల్లో చైతన్యం తీసుకువచ్చారని అటువంటి చంద్రబాబుపై విమర్శలు చేయడం అర్థరహితమని మంజు మండిపడ్డారు. కాయల ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీ చేస్తామని చెప్పి మహిళలు ఓట్లు దొంగలించి తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చి 2019 ఏప్రిల్ 11 నాటికి బకాయి ఉన్నవారికి నాలుగు విడతల్లో మాఫీ చేస్తామని చెప్పడం మోసం కాదా? ఒకేసారి రుణమాఫీ చేస్తామని చెప్పి ఎన్నికల్లో హామీ ఇచ్చి మహిళలను మోసం దగా చేసిన వైసీపీ ప్రభుత్వానికి గాని నాయకులకు గాని చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదని ప్రసన్న లక్ష్మి మండిపడ్డారు. బీసెట్టి హేమ మాట్లాడుతూ సున్నా వడ్డీకి బ్యాంకు రుణాలనీ చెప్పి ఎంత రుణం తీసుకున్న జీరో వడ్డీ ఇస్తామని చెప్పి కేవలం 3 లక్షల కు మాత్రమే సున్నా వడ్డీ చెల్లిస్తున్నారని అది కూడా పూర్తిస్థాయిలో చెల్లించడం లేదని ఇన్ని రకాలుగా మహిళలను మోసం చేస్తూ మోసం గురించి మాట్లాడటం వీరికే చెల్లిందని హేమ అన్నారు. ఇక నవరత్నాలతో ప్రజలందరికీ న్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పుకొని నిబంధనల పేరుతో పేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు హత్యలకు నిరసనగా ఇంటెలిజెన్స్ నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయని సూర్యప్రభ ఘాటుగా విమర్శలు చేశారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు అక్రమాలు పై తెలుగు మహిళ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి తగిన రీతిలో బుద్ధి చెబుతామని మంజు హెచ్చరించారు.

# వాలంటరీ డేటా సేకరణపై సిబిఐ విచారణ జరిపించాలి



గాజువాక, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వము వాలంటరీ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రజల వ్యక్తిగత డేటాను కలెక్ట్ చేసి వారి స్వేచ్ఛని హరించాలని చూడడం దుర్మార్గమైన చర్యని వ్యక్తిగత డేటా కలెక్షన్ పై సిబిఐ దర్యాప్తు జరిపించాలని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో. వాలంటరీ వ్యవస్థను అడ్డం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను తీవ్రంగా ఖండించారు. రాబోయే ఎన్నికల్లో విపక్షాల ఓట్లను తొలగించి లబ్ధి పొందాలని వైకాపా ప్రభుత్వం చూస్తుందని. దానిని ప్రజలు తిప్పుకొడతారని అన్నారు.సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారుల్ని. బ్లాక్ మెయిల్ చేయడానికి ఐప్యాకు ఇచ్చిన సలహాలు వైసిపి పార్టీ. వ్యక్తిగత డేటా సేకరణ పై సిబిఐ దర్యాప్తు జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి. గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్. రాష్ట్ర గవర ఫెడరేషన్ సభ్యులు ఆడారి వెంకట్రావు , రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, గాజువాక నియోజకవర్గం టిడిపి నాయకులు పోతిన వెంకటరావు. 65వ టిడిపి ఇన్చార్జ్ బైపల్లి గాంధీ. అండ్ కృష్ణ. విల్లూరి శివప్రసాద్. అంగ కృష్ణ , శివంగి నాగేశ్వరరావు, కోరికిన చంద్రరావు. తదితరులు పాల్గొన్నారు.

ఓం శ్రీ గురుభ్యో నమః ఓం శ్రీ గణేశాయ నమః ఓం శ్రీ సరస్వత్యై నమః

ప్రాథమిక పౌరోహిత్య శిక్షణ

శ్రీ శంకర చిన్మయం, అలకాపురం వారు పౌరోహిత్యంలో ప్రాథమిక శిక్షణ పొందుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ శిక్షణ కాలంలో అభ్యర్థుల వ్యక్తిగత సాధనకు మరియు దేవాలయం నిర్వహించుటకు కావలసిన అన్ని విధముల పూజా మరియు హోమ పద్ధతులను నేర్పించబడును.

వయస్సు : 16 నుండి 40 సంవత్సరముల వయస్సు గలవారు చేరవచ్చును.
విద్యార్హత : కనిష్ఠము 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
కోర్సు కాలం : ఆరు నెలలు.
దరఖాస్తులను పంపుటకు ఆఖరు తేది : 31-08-2023.
తరగతులు ప్రారంభపు తేది : 06-09-2023.

భోజనం మరియు వసతి ఉచితంగా కల్పించబడును

దరఖాస్తులు మరియు వివరాలకు:
శ్రీ శంకర చిన్మయం, అలకాపురం,
పిట్టలవానిపాలెం (మం), బాపట్ల (జిల్లా),
ఆంధ్ర ప్రదేశ్ – 522329. ఫోన్: 8790557412

# ఎంతకీ దగ్గు తగ్గడం లేదా?



వర్షాకాలం వచ్చిందంటే చాలు ఒక్కొక్కటిగా ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. మొదటి జలుబుతో మొదలవుతుంది. కొంత మందిలో దగ్గు వస్తుంది. తర్వాత జ్వరాలు వచ్చేస్తాయి. కలుషిత నీరు తాగడం, వాతావరణ మార్పు, ఇన్ని రోజులు చల్లని నీరు తాగిన అలవాటులో వాటినే తాగుతుండటం వల్ల గొంతు సమస్యలు తలెత్తి దగ్గు మొదలవుతుంది. కొంత మందిలో 2, 3 రోజుల్లో దగ్గు తగ్గిపోతుంది. కానీ కొంత మంది మాత్రం వారాల తరబడి దగ్గుతో ఇబ్బంది పడుతుంటారు.

అదే పనిగా దగ్గడం వల్ల ఎదుటి వారికి ఇబ్బంది, మనకూ ఇబ్బందే. ఇలాంటి దగ్గును కొన్ని చిట్కాలు ఇట్టే తగ్గించుకోవచ్చని పెద్దలు ఎప్పుడూ చెప్పేది.

వర్షాకాలంలో తడి పెరుగుతుంది. తడి వాతావరణం, చల్లని వాతావరణంలో సూక్ష్మక్రిములు పెరగడానికి అనువైన పరిస్థితులు. దీంతో నీటిలో, ఆహారంలో సూక్ష్మక్రిములు చేరుతాయి. వాటిని తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులకు చేరి రోగాలకు కారణం అవుతాయి. శరీరంలోకి చేరిన బ్యాక్టీరియాను తరిమికొట్టేందుకు మనలోని రోగనిరోధక శక్తి ప్రయత్నిస్తుంది. ఈ రోగనిరోధక శక్తిని కొద్దిగా చేయూత అందిస్తే రోగాలను సులభంగా తగ్గించుకోవచ్చు.

దగ్గు మొదలు కాగానే చాలా మంది మందులు, సిరప్ లు తాగుతుంటారు. దీని వల్ల బయటి నుంచి వచ్చే యాంటీ బాడీలు బ్యాక్టీరియాను చంపి దగ్గు తగ్గిస్తుంది. కానీ ఇలా తరచూ చేయడం మంచిది కాదు అంటున్నారు వైద్యులు. బయటి మందులకంటే కూడా మనలోని రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే వ్యాధులపై పోరాడేలా చూడాలంటున్నారు. అందుకోసం కొన్ని చిట్కాలు పాటించాలి.

**ఆవిరి పట్టుకోవాలి:** జలుబు చేసినా, దగ్గు ఇబ్బంది పెట్టినా చాలా మంది పాటించే చిట్కా ఆవిరి పట్టుకోవడం. ఈ పద్ధతి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి కాబట్టే ఈ రెమిడీ చాలా కాలంగా పాటిస్తూ వస్తున్నాం. వేడి వేడి నీటిలో పసుపు, శొంఠి లాంటివి వేసుకుంటే మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. నీరు, ముక్కు ద్వారా ఆవిరి పీలిస్తే.. గొంతులోని మ్యూకస్ కణాలు చనిపోతాయి. ఆవిరి వేడికి అవి చనిపోవడం వల్ల దగ్గు తగ్గుతుంది. ఇలా ఒకటీ రెండూ సార్లు చేస్తే దగ్గు, జలుబు ఇట్టే తగ్గిపోతుంది.

**వేడినీరు,తేనె:** తేనెకు ఆయుర్వేదంలో ప్రముఖ స్థానం ఉంటుంది. ఆయుర్వేద మందుల్లో తేనెను ఎక్కువగా వాడతారు. అందులోని పోషక విలువల వల్ల తేనె తీసుకోవడం మంచిది అని చెబుతుంటారు. తేనెలోని పోషకాలు ఆరోగ్యానికి మంచివి. వేడి వేడి నీటిలో కొద్దిగా తేనె కలుపుకుని తాగితే మంచి ప్రయోజనం ఉంటుంది. ఊపిరితిత్తులకు కావాల్సిన మాయిశ్చర్ అందుతుంది. ఇలా చేస్తే గొంతు నొప్పి కూడా తగ్గుతుంది.

**నిమ్మరసం:** నిమ్మరసంలో విటమిన్-సి ఉంటుంది. విటమిన్-సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నిమ్మకాయలో, ఉసిరికాయల్లో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. సప్లిమెంట్ల రూపంలో కంటే కూడా విటమిన్-సిని పండ్లు, ఫలాల రూపంలో తీసుకోవడం మరింత మంచిది. అలాగే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె కలుపుకుని తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది.

# డయాబెటిక్ రోగులకు ఎలాంటి చర్మ సమస్యలు వస్తాయి?..



ప్రతిరోజూ మీ చర్మంపై SPF 40 సన్‌స్క్రీన్‌ని ఉపయోగించడం అలవాటు చేసుకోండి. సన్‌స్క్రీన్ మీ చర్మాన్ని సన్ డ్యామేజ్, దాని హానికరమైన ప్రభావాల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి పుష్కలంగా నీరు తాగండి.

మధుమేహం (డయాబెటిక్, షుగర్ వ్యాధి) అనేది ఇతర ఆరోగ్య సమస్యలను కూడా కలిగిస్తుంది. మధుమేహానికి సంబంధించిన బ్లడ్ షుగర్ అసమతుల్యత శరీరంలోని ఇతర అవయవాలను మాత్రమే కాకుండా మన చర్మాన్ని కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ బాధితుల్లో ఎక్కువగా పొడిబారిన చర్మ సమస్యలను ఎదుర్కొంటారు. ఇది దద్దుర్లు, దురద, తరచూ ఇన్ఫెక్షన్ ఏదైనా కావచ్చు. పొడి చర్మ సమస్యలే కాకుండా, రక్తంలో చక్కెర అసమతుల్యత కారణంగా అనేక చర్మ సమస్యలు తలెత్తుతాయి.

బొబ్బలు, చర్మంపై ఎరుపు,ముదురు పాచెస్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, డయాబెటిక్ డెర్మోపతి (లేత గోధుమరంగు పాచెస్ ) అకాంథోసిస్ నైగ్రికన్స్ (ముఖ్యంగా చంకలు, గజ్జలు మెడ వెనుక భాగంలో ముదురు రంగు మారడం) కూడా సంభవించవచ్చు. అయితే మధుమేహం చర్మ సమస్యలను ఎందుకు కలిగిస్తుందో ముందుగా తెలుసుకుందాం.

మధుమేహం లేదా ప్రీ-డయాబెటిక్ పరిస్థితులు ఉన్న చాలా మంది వ్యక్తులు కొన్ని పునరావృత చర్మ సమస్యలను ఎదుర్కొంటారు. మధుమేహం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది. శరీరంలో రక్త ప్రసరణకు అంతరాయం కలిగిస్తుంది. ఫలితంగా, రక్త నాళాలు, నరాలకు తగినంత రక్తం, పోషకాలు లభించకపోవచ్చు.అందువల్ల, ఇది చర్మంలోని కొల్లాజెన్‌ను దెబ్బతీస్తుంది. ఈ కారణంగా, తెల్ల రక్త కణాలు ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కోల్పోతాయి. డయాబెటిస్ అభివృద్ధికి ఇది ఒక కారణం.

దెబ్బతిన్న చర్మ కణాలు సరిగ్గా పనిచేసే సామర్థ్యాన్ని కోల్పోతాయి. ఉష్ణోగ్రత,ఒత్తిడికి పెరిగిన చర్మ సున్నితత్వాన్ని కూడా కలిగిస్తుంది. మధుమేహం ప్రారంభ దశలలో ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులు చర్మపు పాచెస్ సమస్యను ఎదుర్కొంటారు. మెడ లేదా చంకలలో పాచెస్ ఏర్పడవచ్చు. కొంతమందికి పాలిపోయిన చర్మం కూడా ఉంటుంది. రక్తప్రసరణ తగ్గడం వల్ల శరీరంలోని వివిధ భాగాల్లో ముఖ్యంగా పాదాల్లో దురద వస్తుంది. మధుమేహం చర్మాన్ని సున్నితంగా చేస్తుంది. కోతలు, గాయాలు తగిలినప్పుడు..చికిత్స చేయకుండా వదిలేస్తే ఈ గాయాలు రోగనిరోధక వ్యవస్థ పనితీరును ప్రభావితం చేస్తాయి. మధుమేహం నుండి రికవరీని ఆలస్యం చేస్తాయి.

మధుమేహం కుటుంబ చరిత్ర కలిగిన వ్యక్తులు బొల్లి, సోరియాసిస్ వంటి లక్షణాలను ఎదుర్కొంటారు. మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడానికి రెగ్యులర్ మందులు, వ్యాయామం, నియంత్రిత ఆహారం చాలా చర్మ సమస్యలను నియంత్రించడంలో మీకు సహాయపడుతుంది. అలాగే, చర్మ పరిశుభ్రతను కాపాడుకోవడం కూడా చాలా ముఖ్యం. మీ చర్మాన్ని శుభ్రంగా ఉంచుకోండి. ముఖ్యంగా చంకల కింద, రొమ్ముల కింద, కాలి వేళ్ల మధ్య, నడుము చుట్టూ ఉన్న ప్రాంతాలు పొడిగా, తేమ లేకుండా ఉండేలా చూసుకోండి.

ఎక్కువ వేడి నీటితో స్నానం చేయకూడదు. చెమటను తగ్గించుకోవడానికి వేడి వాతావరణంలో రోజుకు రెండుసార్లు తలస్నానం చేయడం అలవాటు చేసుకోండి. ఇది సంక్రమణ అవకాశాలను తగ్గిస్తుంది. మీ చర్మాన్ని తేమగా ఉంచుకోవటం కూడా ముఖ్యం. మీ చర్మం పొడిగా ఉంటే శరీరమంతా మాయిశ్చరైజర్‌ను ఉపయోగించవచ్చు. ఎందుకంటే పొడిబారడం వల్ల అలర్జీ వస్తుంది. అలాగే, చేతులు, కాళ్ళను జాగ్రత్తగా చూసుకోండి.

డయాబెటిక్ రోగులు చర్మం, ఇతర అవయవాలకు సంబంధించిన వ్యాధులకు ఎక్కువగా గురవుతారు. పుండ్లు, తెగిన గాయాలనుండి జాగ్రత్తగా ఉండండి.. బాగా సరిపోయే వెడల్పు, ఫ్లాట్ చెప్పులు ధరించడం ఉత్తమం. పొరపాటున ఏదైనా గాయం అయినట్లయితే..ఆ కోతలు, గాయాలపై వెంటనే యాంటీబయాటిక్ క్రీములను వాడండి. ఎల్లప్పుడూ సన్‌స్క్రీన్ ఉపయోగించండి.

ప్రతిరోజూ మీ చర్మంపై SPF 40 సన్‌స్క్రీన్‌ని ఉపయోగించడం అలవాటు చేసుకోండి. సన్‌స్క్రీన్ మీ చర్మాన్ని సన్ డ్యామేజ్, దాని హానికరమైన ప్రభావాల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి పుష్కలంగా నీరు తాగండి. మీ రోజువారీ ఆహారంలో దాల్చినచెక్క, జామున్, కలబంద, బెర్రీలు, టమోటాలు, గూస్బెర్రీ, పెరుగు, నిమ్మకాయ వంటి ఆహారాలను తీసుకోవటం అలవాటు చేసుకోండి.

# జీవ క్రియ రుగ్మత



అధిక రక్తపోటు, ముందస్తు మధుమేహం (ప్రి డయా బిటిస్), మధుమేహం విజృంభిస్తున్నాయి. మనదేశంలో 35.5% మంది అధిక రక్తపోటు, 15.3% మంది ముందస్తు మధుమేహం, 11.4% మంది మధుమేహంతో బాధ పడుతున్నట్టు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఆధ్వర్యంలో మద్రాస్ డయాబిటిస్ రిసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడి కావటమే దీనికి నిదర్శనం. బొజ్జ (39.5%), ఊబకాయం (28.6%) కూడా తక్కువేమీ కాదు. వేర్వేరు సమస్యలుగా అనిపించొచ్చు గానీ ఇవన్నీ జీవక్రియ రుగ్మత(మెటబాలిక్ సిండ్రోమ్)తో ముడిపడినవే. ఇది ప్రత్యేకించి భారతీయులు, భారత సంతతికి చెందినవారిలోనే అధికం. మిగతా దేశాల్లో 30% మంది జీవక్రియ రుగ్మత కనిపిస్తుండగా.. మనదేశంలో అంతకన్నా ఎక్కువమంది దీని బారినపడుతుండటం గమనార్హం. పైగా పదేళ్ల ముందుగానూ దాడి చేస్తోంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే సునామీలా విరుచుకు పడటం ఖాయం.

మన శరీరంలో నిరంతరం బోలెడన్ని రసాయనిక, శారీరక మార్పులు జరుగుతుంటాయి. వీటినే జీవక్రియలు (మెటబాలిజమ్) అంటారు. శరీరం ఎదగటానికి, అవయవాలన్నీ సక్రమంగా పని చేయటానికివి అత్యవసరం. ఇవి అస్తవ్యస్తం కావటం వల్ల రకరకాల సమస్యలు తలెత్తుతాయి. వీటన్నింటినీ కలిపే 'జీవక్రియ రుగ్మత' అని పిలుస్తున్నారు. ఇది చడీ చప్పుడు లేకుండా చాప కింద నీరులా దాడి చేస్తుంది. గుర్తించేసరికే చాలామందిలో ఇతరత్రా దుష్ప్రభావాలూ మొదలై ఉండటం ఆందోళనకరం. కాబట్టే దీన్ని నిశ్శబ్ద హంతకిగా భావిస్తున్నారు. జీవక్రియ రుగ్మతలో బోలెడన్ని సమస్యలు ఇమిడి ఉండటం వల్ల దీన్ని వివిధ దేశాలు, సంస్థలు రకరకాలుగా నిర్వచించాయి. వీటన్నింటిలో ఉమ్మడిగా కనిపించే, ముఖ్యమైన సమస్యలు ఐదు. అవి..

1. **రక్తపోటు:** రక్తం ప్రవహించేటప్పుడు రక్తనాళ గోడల మీద కొంత పీడనం పడుతుంది. ఇది 130/85 కన్నా మించితే జీవక్రియ రుగ్మత కిందే పరిగణిస్తారు.

2. **రక్తంలో గ్లూకోజు:** కణాల్లోకి గ్లూకోజు చేరుకునేలా చేసే ఇన్సులిన్‌కు కణాలు స్పందించకపోతే రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరుగుతాయి. మూడు నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ పరీక్షతో దీన్ని గుర్తించొచ్చు. దీని ఫలితాలు 5.7 కన్నా పెరిగితే జీవక్రియ రుగ్మత ఉన్నట్టే.

3. **చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్):** రక్తంలో చెడు కొలెస్ట్రాల్ చాలా సమస్యలు సృష్టిస్తుంది. ఇది 90 ఎంజీ/డీఎల్ కన్నా పెరిగితే ప్రమాదమే.

4. **ట్రైగ్లిజరైడ్లు:** రక్తంలో వీటి మోతాదులు 150 ఎంజీ/డీఎల్ కన్నా మించటం జీవక్రియ రుగ్మతకు సూచికే.

5. **బొజ్జ:** ఇది పైకి స్పష్టంగానే కనిపిస్తుంటుంది. బొడ్డు వద్ద కడుపు చుట్టుకొలత మగవారిలో 80 సెంటీమీటర్లు, ఆడవారిలో 90 సెంటీమీటర్లు దాటితే ప్రమాద సంకేతమే.

వీటిల్లో అన్నీ ఉండాల్సిన పనిలేదు. ఏ రెండు సమస్యలున్నా జీవక్రియ రుగ్మతతో బాధపడుతున్నట్టే. ఇవన్నీ ఒకదాంతో మరోటి ముడిపడి ఉంటాయి కూడా. ఉదాహరణకు- రక్తంలో గ్లూకోజు పెరిగితే కొలెస్ట్రాల్ మోతాదులూ అస్తవ్యస్తమవుతాయి. బొజ్జ మూలంగా రక్తంలో గ్లూకోజు, రక్తపోటు పెరుగుతాయి. చివరికి ఇవన్నీ కలిసి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తాయి. కాలేయంలో కొవ్వు పేరుకోవటం, నిద్రలో శ్వాసకు అడ్డంకి తలెత్తటం, ఆడవారిలో అండాశయాల్లో నీటి తిత్తులు, మతిమరుపు, కొన్ని క్యాన్సర్ల వంటి సమస్యలూ జీవక్రియ రుగ్మతతో తలెత్తే సమస్యలే.

**గుర్తించేదెలా?**

జీవక్రియ రుగ్మతలో ప్రత్యేకించి బయటపడే లక్షణాలేవీ ఉండవు. రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు పెరిగినా పైకి మామూలుగానే ఉంటారు. అందువల్ల గుర్తించటం కష్టం. కడుపు వద్ద కొవ్వు పేరుకుపోతే బొజ్జ రూపంలో కనిపిస్తుంది. లావుగా లేకపోయినా కొందరికి బొజ్జ ఉండొచ్చు. గ్లూకోజు పెరిగితే మాత్రం నీరసం, నెలకు 2 కిలోల కన్నా ఎక్కువ బరువు తగ్గటం, గాయాలు త్వరగా మానకపోవటం వంటి లక్షణాలు కనిపించొచ్చు. జీవక్రియ రుగ్మతను ఏదో ఒక్క పరీక్షతో నిర్ధరించలేం. అందుకే మిగతా దేశాల్లో 40 ఏళ్లు దాటాక రక్తపోటును కొలుచుకోవటంతో పాటు రక్తంలో గ్లూకోజు, చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ల మోతాదులను పరీక్షించుకోవాలని సూచిస్తున్నారు. అయితే భారతీయులు, భారత సంతతికి చెందినవారిలో ముందే తలెత్తుతుండం వల్ల అంతకన్నా ముందే పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. లక్షణాల మీద ఆధారపడకుండా 25 ఏళ్లు దాటినవారంతా ఏటా ఒక్కసారైనా పరగడుపున ఈ పరీక్షలు చేయించుకోవాలి. ఇవి చవకగా, అన్నిచోట్లా అందుబాటులో ఉన్నాయి. బొజ్జ విషయంలోనూ జాగ్రత్త అవసరం. బొడ్డు వద్ద కడుపు చుట్టుకొలత మగవారిలో 80 సె.మీ., ఆడవారిలో 90 సె.మీ. మించితే అప్రమత్తం కావాల్సిందే. జీవక్రియ రుగ్మతను గుర్తించటానికి ఇన్సులిన్, సీఆర్‌పీ, హెూమోసిస్టీన్, లైపోప్రొటీన్ ఏ, యూరిక్ యాసిడ్, అడిపోనెక్టిన్ వంటి ఇతరత్రా పరీక్షలున్నాయి. కాకపోతే వీటి ఖరీదు ఎక్కువ.

**చికిత్స- మందులు ప్రధానం**

సేంద్రియ పదార్థాలు, పీచు ఎక్కువగా ఉన్న పదార్థాలు తినటం.. వ్యాయామం చేయటం ద్వారా అధిక రక్తపోటు, మధుమేహం వంటి జబ్బులు రాకుండా చూసుకోవచ్చనే ప్రచారాలు చూస్తూనే ఉన్నాం. అయితే ఇలాంటి ఆహార, వ్యాయామ నియమాలతో 3 నెలల దాటినా ఎలాంటి ఫలితం కనిపించకపోతే అవి ఉపయోగపడవనే సంగతి అంతా గుర్తించాలి. అందుకే జీవక్రియ రుగ్మత చికిత్సలో మందులకు ప్రాధాన్యం ఇవ్వాలనే భావన బలపడుతోంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు నిర్ధారణ అయిన తొలిరోజు నుంచే మందులు వాడుకోవటం మంచిది. గ్లూకోజు ఎక్కువగా గలవారికి మెట్‌ఫార్మిన్ ఉపయోగపడుతుంది. అధిక రక్తపోటును తగ్గించటానికి డైయూరెటిక్స్, ఏసీఈ ఇన్‌హిబిటార్స్, బీటా బ్లాకర్స్ వంటి మందులు తోడ్పడతాయి. ఎల్‌డీఎల్‌కు స్టాటిన్లు, ట్రైగ్లిజరైడ్లకు ఫైబ్రేట్స్ రకం మందులు ఉపయోగపడతాయి. ఆయా సమస్యలకు తగిన మందులు వాడుతూనే జీవనశైలి మార్పులు పాటించాలి. ఆహార, వ్యాయామ నియమాలు పాటిస్తున్నాం కదాని మందుల వాడకం మానరాదు.

**జీవనశైలి మార్పుతో మేలు**

జీవక్రియ రుగ్మత నివారణకే కాదు, చికిత్సకూ మంచి జీవనశైలి తోడ్పడుతుంది. నివారణ అనేది జీవితాంతం అనుసరించాల్సిన విధానమే గానీ ఏదో కొన్ని రోజులకు పరిమితమయ్యేది కాదని తెలుసుకోవాలి.

**ఆహారం:** వీటిల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది సంక్లిష్ట పిండి పదార్థాలు తీసుకోవటం. ఇందుకు చిరుధాన్యాలు మంచి ప్రత్యామ్నాయం. ఇవి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించి, తక్కువ తినేలా చేస్తాయి. సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహార పదార్థాలూ మేలు చేస్తాయి. అలాగే నూనె, కొవ్వు పదార్థాలు తగ్గించుకోవాలి. తగినంత ప్రొటీన్ తినటమూ చాలా ముఖ్యం. ఇది కండర వృద్ధికి దోహదం చేస్తుంది.


**వ్యాయామం:** ఇది కేలరీలు ఖర్చవ్వటానికే కాదు.. శక్తిని వినియోగించుకునే కండరాలు పుంజుకోవటానికీ తోడ్పడుతుంది.

**యోగా:** ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. కంటి నిండా నిద్ర పట్టేలా చేస్తుంది. ఇలా జీవక్రియ రుగ్మత తగ్గటానికి దోహదం చేస్తుంది.

**ఎందుకొస్తుంది?**

జీవక్రియ రుగ్మతకు రకరకాల కారణాలు దోహదం చేస్తుంటాయి. వీటిల్లో కొన్ని సరిదిద్దుకోలేనివి. కొన్ని సరిదిద్దుకునే అవకాశమున్నవి.

**సరిదిద్దుకోలేని కారణాలు:** త్రిఫ్టీ జన్యువు (జీనోటైప్): సరిదిద్దుకోలేని కారణాల్లో ఇదే ప్రధానమైంది. భారతీయులు, భారత సంతతికి చెందినవారికే ప్రత్యేకించింది. ఇది పురాతన కాలం నుంచే సంక్రమించింది. కొంచెం తిన్నా కూడా భవిష్యత్ అవసరాల కోసం శక్తిని నిల్వ చేయటం దీని ప్రత్యేకత. తరచూ కరవు, క్షామం తాండ విస్తుండటం.. పస్తులుండటం, సుదీర్ఘ సముద్రయానం వంటి పరిస్థితులనూ తట్టుకొని మనుగడ సాగించటానికి వీలుగా మారిన జన్యు విధానమిది. వేలాది ఏళ్లుగా ప్రపంచంలోని అన్ని తెగల జాతులకు చెందినవారు భారత ఉపఖండానికి వచ్చి స్థిరపడ్డారు. దీనికి మూడు వైపులా సముద్రాలు ఉండటంతో మరోచోటుకు భూమార్గం ద్వారా వెళ్లటం సాధ్యం కాలేదు. దీంతో సుదీర్ఘ సముద్రయానాలు ఆరంభించారు. ఎంతోమంది మరణించారు. అన్ని కఠిన పరిస్థితులను తట్టుకొని కొందరు బతికి బట్టకట్టారు (జీన్ సెలెక్షన్). వీరి సంతానంలో త్రిఫ్టీ జీనోటైప్ పురుడు పోసుకుందని భావన. దీంతో నెలల తరబడి తిండి లభించకపోయినా బతికే సామర్థ్యం వచ్చింది. సైద్ధాంతిక ఊహే అయినా ఇది నిజమేనని చాలా అధ్యయనాల్లో బయటపడింది. ఇప్పటికీ ఎక్కువకాలం తిండి తినకపోయినా జీవించగలిగేది భారతీయులు, భారత సంతతి వారే. కరవు, క్షామం నెలకొన్నప్పుడు.. తిండి అందుబాటులో లేనప్పుడు వరంగా పనిచేసిన ఈ త్రిఫ్టీ జన్యువే ఇప్పుడు శాపంగా మారింది. ప్రస్తుతం తగినంత ఆహారం అందుబాటులో ఉంది. ముప్పూటలా తింటున్నాం. అయినా కూడా ఈ జన్యువు తన పని మానలేదు. మాంసకృత్తులు, కొవ్వు రూపంలో శక్తిని దాచుకుంటూనే వస్తోంది. ముఖ్యంగా కాలేయం చుట్టూ, కాలేయంలోనూ, మూత్రపిండాల చుట్టూ కొవ్వును నిల్వ చేసుకుంటోంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు పెరగటానికి, బొజ్జ వంటి సమస్యలకు కారణమవుతోంది.




**వయసు:** మన శరీరంలో జరిగే అన్ని పనులనూ ప్రతీ కణమూ చేస్తుంది. శక్తిని వినియోగించుకోవటం, దాచుకోవటం, మరణించటం వంటి జీవక్రియలన్నీ చేస్తుంది. సాధారణంగా 40 ఏళ్లు దాటాక వీటి వేగం మందగిస్తూ వస్తుంది. కానీ మనలో పదేళ్ల ముందే ఇది మొదలవుతోంది. అందువల్ల భారతీయులు, భారత సంతతికి చెందిన ప్రతి ఒక్కరూ 25 ఏళ్లు దాటాక అప్రమత్తంగా ఉండటం మంచిది.

**సరిదిద్దుకోగల కారణాలు**

**బొజ్జ:** పెద్దవారే కాదు, ఇటీవల మనదేశంలో చిన్నవారూ బాగా బరువు పెరిగిపోతున్నారు. గత పదేళ్లలోనే ఈ ధోరణి ఎక్కువైంది. 10 నుంచి 20 ఏళ్ల వయసువారిలో 50% మంది బరువు ఎక్కువగా ఉంటున్నట్టు గుర్తిస్తున్నాం. ఇది గ్లూకోజు, రక్తపోటు పెరగటానికి దారితీస్తుంది. ఇలా చిన్నవయసులో గ్లూకోజు, రక్తపోటు ఎక్కువగా ఉండటం వల్ల కిడ్నీ, గుండెజబ్బుల వంటి వాటితో త్వరగా మరణించే ప్రమాదమూ పెరుగుతుండటం ఆందోళనకరం.

**శారీరక శ్రమ తగ్గటం:** ఒకప్పుడు పట్టణాల్లోనే శారీరక శ్రమ తక్కువని అనుకునేవారు. వ్యవసాయ పనుల్లో యంత్రాల వాడకం వంటి వాటితో ఇప్పుడు గ్రామాల్లోనూ ఈ ధోరణి పెరిగిపోయింది. అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం వంటి సమస్యలన్నీ పట్టణాలు, గ్రామాల్లో దాదాపు సమానంగానే కనిపిస్తున్నాయి. శారీరక శ్రమ తగ్గితే లావు పెరగటం ఒక సమస్య అయితే కండరాల్లో కొవ్వు పేరుకోవటం మరో సమస్య. శ్రమ చేసేవారిలో కండరాల మోతాదు ఎక్కువగా ఉంటుంది. అదే శ్రమ చేయనివారిలో శరీరం ఎక్కడ వీలైతే అక్కడ కొవ్వును దాచుకోవటానికి ప్రయత్నిస్తుంది. కండర పోచల మధ్యలోనూ కొవ్వును దాచుకుంటుంది. కొవ్వు కణాలు ఎక్కడున్నా వినాళ గ్రంథుల్లాగానే పనిచేస్తాయి. సైటోకైన్ల వంటి వాపు కారకాలను పుట్టిస్తాయి. ఇవి నేరుగా రక్తంలోకే విడుదలవుతాయి. సాంక్రమికేతర జబ్బులకు ఈ వాపు కారకాలే మూలం.

**నూనె, కొవ్వు పదార్థాలు:** ఒకప్పటికన్నా ఇప్పుడు నూనె, కొవ్వు పదార్థాల వాడకం బాగా పెరిగిపోయింది. వీటితో కేలరీలు ఎక్కువగా లభిస్తాయి. శరీరం వినియోగించుకోకుండా మిగిలిన కేలరీలు కొవ్వుగా మారి అవయవాల చుట్టూ పేరుకుపోతుంది. ఫలితంగా బరువు పెరుగుతుంది. బొజ్జ వస్తుంది. చెడ్డ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లూ పెరుగుతాయి.

**వాయు కాలుష్యం:** జీవక్రియ రుగ్మత కారకాల విషయంలో ఇటీవల కొత్త విషయాలు బయటపడుతున్నాయి. వీటిలో ప్రధానంగా చెప్పాల్సింది వాయు కాలుష్యం గురించే. కొవిడ్ మహమ్మారి కన్నా ముందు నుంచే మనదేశంలో మిగతా దేశాల కన్నా వాయు కాలుష్యం ఎక్కువగా ఉంటున్నట్టు గుర్తించారు. దీనికి ప్రధాన కారణం పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చటం, వంట చెరకు వినియోగం, శిలాజ ఇంధనాల దహనం. వాయు కాలుష్యంతో మధుమేహం రావటమే కాదు.. మరణాలకూ దారితీస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. మధుమేహంతో ఏటా 5.5 లక్షల మరణాలు సంభవిస్తుండగా.. వీటిల్లో 50వేల మరణాలకు వాయు కాలుష్యమే కారణమవుతోంది. అంటే ప్రతి ఆరు మధుమేహ మరణాల్లో ఒకటి వాయు కాలుష్యంతోనే ముడిపడి ఉంటోది అన్నమాట. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు.. పొలాల్లో చల్లే ఆర్గనో ఫాస్ఫరస్, ఆర్గనో ఫ్లోరైడ్ క్రిమి సంహారకాలు.. కొన్నిరకాల ఎరువులు సైతం కాలుష్యానికి కారణమవుతున్నాయి.

**వరమే శాపమై**

శక్తి వినియోగంలో హార్మోన్ల పాత్ర కీలకం. కొన్నేమో సంక్లిష్ట పదార్థాలను చిన్నవిగా విడగొట్టి, శక్తిని విడుదల చేస్తుంటాయి (కెటబాలిక్). కొన్నేమో చిన్న, సాధారణ పదార్థాలను సంక్లిష్టమైనవిగా మార్చి, శరీరంలో నిల్వ ఉండేలా చేస్తాయి (అనబాలిక్). చాలా హార్మోన్లు ఈ రెండు రకాల పనులను కలిపి నిర్వర్తిస్తుంటాయి. కానీ ఎందుకనో జీవ పరిణామక్రమంలో ఇన్సులిన్ ఒక్కటే కేవలం నిల్వ ఉంచుకునే హార్మోన్‌గా రూపొందింది. ఇది కణాల్లోకి గ్లూకోజు, అమైనో ఆమ్లాలు, కొవ్వు ఆమ్లాలు, లవణాలను చేరవేస్తుందే తప్ప తనకు తానుగా శక్తిని వెలువరించలేదు. సాధారణంగా రక్తంలో ఇన్సులిన్ 15-40 మైక్రోయూనిట్లు/మిలీ మోతాదులో ఉంటుంది. కానీ భారతీయులు, భారత సంతతికి చెందినవారిలో పరగడుపున, భోజనం చేశాక ఇంతకన్నా ఎక్కువే ఉంటుంది. ఇది మనకు మాత్రమే ప్రత్యేకమైన గుణం. ఇన్సులిన్ ఎక్కువగా ఉండటానికి కారణమూ త్రిఫ్టీ జీనోటైపే. మనం తిన్న ఆహారం జీర్ణమయ్యాక గ్లూకోజు, కొవ్వు ఆమ్లాలు, అమైనో ఆమ్లాల వంటి రూపాల్లోకి విడిపోతుంది. ఇవి రక్తం ద్వారా కాలేయంలోకి వెళ్తాయి. మున్ముందు ఆహారం అందుబాటులో ఉండదనే భావనతో శరీరం గ్లూకోజు, కొవ్వును వివిధ భాగాల్లో.. ముఖ్యంగా కాలేయంలో, కొవ్వు కణాల్లో, కండర పోచల మధ్యలో దాస్తుంది. ఇందుకు తోడ్పడే ఏకైక హార్మోన్ ఇన్సులినే. నిజానికి ఇది మంచి పనే. తిండి దొరకని పరిస్థితుల్లో శరీర మనుగడకు తోడ్పడుతుంది. కానీ ప్రస్తుతం తగినంత.. ఆ మాటకొస్తే ఎక్కువ ఆహారం తింటున్నా కూడా ఇన్సులిన్ తన మానాన తను పని చేసుకుపోతోంది. పిండి పదార్థాన్ని గ్లైకోజెన్‌గా, కొవ్వు పదార్థాన్ని కొవ్వు ఆమ్లాలుగా, అమైనో ఆమ్లాలను ప్రొటీన్ రూపంలో దాస్తోంది. ఇదే కొన్ని దుష్ప్రభావాలకు దారితీస్తుంది. వీటిల్లో ప్రధానమైనవి రక్తంలో గ్లూకోజు, చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు పెరగటం. ట్రైగ్లిజరైడ్లతోనే శరీరానికి శక్తి లభిస్తుంది గానీ ఎక్కువైతేనే సమస్యలు సృష్టిస్తుంది. అలాగే ఎల్‌డీఎల్ కూడా. సాధారణంగా ఇది రక్తనాళాల లోపలి గోడల్లో పగుళ్లు ఏర్పడినప్పుడు, వాటిని పూడ్చటానికి తోడ్పడుతుంది. అయితే దీని మోతాదులు పెరిగితే మాత్రం అక్కడే పోగుపడుతుంది. అక్కడికి తెల్ల రక్తకణాల వంటివి చేరుకొని, క్రమంగా పూడికలు ఏర్పడతాయి. అందుకే దీన్ని చెడు కొలెస్ట్రాల్‌గా భావిస్తున్నాం.

## నిరుద్యోగులకు భవిష్యత్లో మరిన్ని అవకాశాలు - తిరుపతి ఎంపీ గురుమూర్తి



రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ప్రభుత్వానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏజెన్సీ కార్యాలయంలో సూట్స్ కేర్ నెట్వర్క్ కంపెనీ వారు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 120 మంది అభ్యర్థులు హాజరు కాగా మూడు దశలలో జరిగిన ఇంటర్వ్యూలో 16 మందిని ఎంపిక చేయడం జరిగింది.

ఎంపికైన అభ్యర్థులకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆఫర్ లెటర్స్ అందచేసి అభినందించారు. ఎంపికైన వారు కష్టపడి పని చేసి కంపెనీ ఉన్నతికి కృషి చేయాలనీ కోరారు. తిరుపతి జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు పేరెన్నిక గల కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని భవిష్యత్లో నిరుద్యోగ యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన తెలియజేసారు.


సూట్స్ సోఫియో హెల్త్ టెక్ కంపెనీ భారతదేశంలో అందరికి అందుబాటులో ఆరోగ్య సంరక్షణ మరియు గోల్డెన్ అవర్ ట్రామా కేర్ సాధించటానికి ఆరోగ్య సేవలు డిజిటలైజేషన్ ద్వారా ప్రజలలోకి తీసుకొస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేసారు. అదే విధంగా తిరుపతి జిల్లా మాత్రమే కాకుండా చిత్తూరు జిల్లా నుండి అనంతపురం జిల్లా వరకు ప్రతిభ కలిగిన నిరుద్యోగులకు సూట్స్ కేర్ నెట్వర్క్ కంపెనీ వారు భవిష్యత్లో ఉద్యోగ అవకాశాలను కల్పించబోతున్నారని సూట్స్ కేర్ నెట్వర్క్ కంపెనీ సీఈఓ డా. సోమశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏజెన్సీ సంస్థ సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ చెవిరెడ్డి హేమచంద్ర రెడ్డి మరియు సూట్స్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## జీవీఎంసీ కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మని కలిసిన కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్పొరేటర్లు అందరితో కలిసి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలు పై చర్చించి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్, బర్కత్ అలి, కార్పొరేటర్లు సాది పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి, శ్రీనివాస్, పి.ఉషశ్రీ,కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,చల్లా రజని, ఈశ్వరరావు, కె.వి.యన్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెంటమాంబ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 74 వ వార్డు దయల్ నగర్ లోవలో వెలిసియున్న శ్రీ శ్రీ శ్రీ పెంటమాంబ అమ్మవారు 30వ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజులపాటు ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మూడు రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు భక్తిశ్రద్ధలతో భక్తుల ఘనంగా నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అమ్మవారి పండగ మూడో రోజు అనుపుమహోత్సవం కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. ఈ అనుపు మహోత్సవానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గారు జీవీఎంసీ 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనుపు మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాల నుండి దయాల్ నగర్ లోవలో వెలసి ఉన్న పెంటమాంబ పండగను అత్యంత పత్రద్దులతో ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీని వారికి సహకరిస్తున్న గ్రామ పెద్దలు, గ్రామ కమిటీని ప్రజలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో రాజన్ నాయుడు. బొడ్డు గోవింద్. లోకేష్. లారం చినబాబు. సత్యం. ఆటోమెకానిక్ శివరెడ్డి. అప్పల రెడ్డి. గురుకునాయుడు. పాపారావు. అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా సుపరిపాలన కై నియోజకవర్గాల వారీగా సమీక్షలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి కమిటీ సమావే శాలు నిర్వహించి పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో అందిస్తూ ప్రజలకు చేరువగా గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా సుపరిపాలన పై దృష్టి సారించిందని జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు, ఉపముఖ్యమంత్రి రాజన్న దొర పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశానుసారం నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించడానికి నాంది పలికామని మొట్టమొదటిగా అనకాపల్లి జిల్లాలో మాడుగుల నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇకపై ప్రతీ సోమవారం ఒక నియోజకవర్గం పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ అభివృద్ధి కమిటీల ద్వారా ప్రభుత్వ ఆలోచన విధానాన్ని దృష్టిలో ఉంచుకొని మరింత స్ఫూర్తితో అభివృద్ధి సంక్షేమ ఫలాలు నియోజకవర్గం మొత్తం పూర్తిస్థాయిలో అమలయ్యే లా చర్యలు చేపట్టి రాష్ట్రంలో ఉత్తమ స్థానంలో నియోజకవర్గాలు నిలిచేలా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఎక్కువ శాతం ప్రజల అభివృద్ధికి ప్రాధాన్యత క్రమంలో పనులు మంజూరుకు నిధులు కోరిన యెడల మంజూరు చేస్తూ నియోజ కవర్గాన్ని ప్రగతి పదంలో నడిపించేందుకు సహకరి స్తున్నార న్నారు. శాసనసభ్యులు జిల్లా యంత్రాంగం సహకారంతో అన్ని పారా మీటర్లలో సత్ఫలితాలు తీసుకుని రావడానికి ప్రయత్నిస్తున్నామని ఈ సమీక్ష ద్వారా తెలియజేశారు.

నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ తమ వద్దకు తీసుకొచ్చిన యెడల అవి తక్షణ పరిష్కారం చేయుటకు అన్ని విధాల ప్రయత్నిస్తామని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రహదారుల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఇబ్బందులుగా ఉండే రోడ్డులను తక్షణమే రిపేరు చేసి, అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపించి వాటికి అనుమతులు వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గారు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో గల వడ్డాది-మాడుగుల, వడ్డాది-పాడేరు రోడ్డు బాగోక పోవడం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, దాన్ని తక్షణమే బాగు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా మాడుగుల నియోజకవర్గంలో గల అంగన్వాడి సెంటర్ల గూర్చి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను సమీక్షించారు. జిల్లాలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లకు కనీస సదుపాయాలు లేవో అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, వీలుకాని పక్షంలో మరమ్మతులు లేదా నూతన భవనం లకు ప్రతిపాదనలు తయారు చేసి తమ దృష్టికి తీసుకువచ్చిన యెడల తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాడుగుల నియోజకవర్గం లో గల జగనన్న ఇళ్ల గురించి సమీక్షించారు. కోర్టు పరిధిలో ఉన్న జగనన్న లేఔట్ లో సమస్యలను జాయింట్ కలెక్టర్ గారిని స్వయంగా పరీక్షించి తగిన తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖపట్నం నుంచి ఇరిగేషన్ డివిజనల్ ఆఫీసు నర్సీపట్నం కి తరలిస్తూ గవర్నమెంట్ ఆదేశాలు ఇచ్చిందని దానిపై తక్షణమే డివిజనల్ కార్యాలయము ను నర్సీపట్నంలో ఏర్పరిచి అక్కడ నుండే విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్లకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వినియోగమునకు చర్యలు తీసుకోవాలని ఎస్ ఇ ఇరిగేషన్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

# ఆసియాలో వాతావరణ సంక్షోభం.. ఓవైపు ముంచెత్తుతున్న వానలు

## మరోవైపు భారీ ఉష్ణోగ్రతలు.. ఎందుకిలా?

ప్రపంచంలోనే అతిపెద్దదైన, అత్యధిక జనాభా కలిగిన ఆసియా ఖండం ఇప్పుడు వాతావరణ సంక్షోభంలో చిక్కుకుంది. ఆసియాలోని ప్రధాన దేశాలైన భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో భారీ వర్షాలు పోటెత్తుతున్నాయి. ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని చోట్ల ఎన్నడూ ఎరుగని రీతిలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు బెంబేలెత్తిస్తున్నాయి.

ముఖ్యంగా మన దేశంలో వానలు ఉత్తరాదిని కుదిపేస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, ఢిల్లీ, అస్సాం, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురిశాయి. కురుస్తూనే ఉన్నాయి. కొండచరియలు విరిగిపడుతున్నాయి. వరదలు ఊర్లకు ఊర్లను ముంచెత్తుతున్నాయి. గత 40 ఏళ్లలో ఎన్నడూ లేని రీతిలో ఈ నెల 10న ఢిల్లీలో వర్షాలు కురిశాయి. దీంతో యమునా నది ప్రమాదకర స్థాయిలో ప్రవహించింది. వరదల ధాటికి ఢిల్లీలోని ఎర్రకోట, సీఎం నివాసం సహా ఎన్నో ప్రాంతాలు జలమయమయ్యాయి. యూపీలోని తాజ్ మహల్ ను కూడా వరద తాకింది. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రస్తుతం తాత్కాలిక షెల్టర్లలో తలదాచుకుంటున్నారు. యమున ఇంకా ఇంకా ఉద్ధృతంగానే ప్రవహిస్తోంది.

వానలు ఆగడం లేదు. రానున్న రోజుల్లో పలు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లో పెద్దగా వర్షాలు పడటం లేదు. మేఘాలు ఆవరిస్తున్నా.. చిన్న చినుకులే తప్ప పెద్ద వానలు కురవడం లేదు. దీంతో చాలా చోట్ల విత్తనాలు కూడా మొలకత్తని పరిస్థితి.

గత శనివారం దక్షిణ కొరియాలోని చియంగ్జు సిటీలో పోటెత్తిన ఆకస్మిక వరదలతో అండర్ పాస్ కింద చిక్కుకుని 13 మంది చనిపోయారు. మొత్తంగా సౌత్ కొరియాలో ఇటీవల 41 మంది చనిపోయారు. "భవిష్యత్ లో ఈ రకమైన తీవ్ర వాతావరణ పరిస్థితులు సర్వసాధారణం అవుతాయి.



వాతావరణ మార్పులను మనం అంగీకరించాలి. అందుకు అనుగుణంగా మనం వ్యవహరించాలి" అంటూ దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్.. భవిష్యత్ సవాళ్లకు సిద్ధంగా ఉండాలంటూ తన ప్రజలను హెచ్చరించారు. జపాన్ లో కురిసిన రికార్డు స్థాయి వానలకు ఆరుగురు చనిపోగా, ఎంతో మంది గల్లంతయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ లేని రీతిలో వర్షాలు పడుతున్నాయంటూ జపాన్ వాతావరణ శాఖ చెప్పడం గమనార్హం. ఫిలిప్పీన్స్, కాంబోడియా తదితర దేశాల్లోనూ ఇదే పరిస్థితి.

**రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు**

ఇంకో వైపు ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. సోమవారం చైనాలో రికార్డు స్థాయిలో 52.2 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. చైనాలోని 5కు పైగా వాతావరణ కేంద్రాల్లో 50 డిగ్రీలకు పైనే టెంపరేచర్లు నమోదయ్యాయి. ఈ నెల ప్రారంభంలో బీజింగ్ లో 40 డిగ్రీల పైన ఎండలు ఠారెత్తించడంతో.. అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. మరోవైపు సోమవారం జపాన్ లోని కిర్యులో 39.7 డిగ్రీలు, హాటొయామా సిటీలో 39.6 డిగ్రీలు నమోదయ్యాయి. దీంతో వడదెబ్బకు గురవుతున్న వృద్ధుల సంఖ్య పెరిగిపోతోంది. జపాన్ లో వృద్ధుల సంఖ్య 28 శాతం కావడం గమనార్హం.

**మానవ తప్పిదాలే కారణం**

"మానవ తప్పిదాల కారణంగా వాతావరణ సంక్షోభం పెరిగిపోతోంది. పరిస్థితి ఇలానే ఉంటే తీవ్రమైన వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయి. అవి మరింతగా పెరుగుతాయి" అని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 440 కోట్ల మందికిపైగా జనాభా ఉన్న ఆసియా.. వాతావరణ మార్పుల ప్రభావానికి తీవ్రంగా గురవుతుందని, ఇటీవలి తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగా నీటి కొరత, పంట వైఫల్యాలు, ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఏర్పడిందని చెబుతున్నారు. ఈ విపత్తుల వల్ల పేదలే ఎక్కువగా ప్రభావితమవుతున్నారని పేర్కొంటున్నారు.

**పాకిస్థాన్ తోనే ఆగిపోదు**

పాకిస్థాన్ ప్రస్తుత పరిస్థితిని శాస్త్రవేత్తలు ఓ ఉదాహరణగా చూపిస్తున్నారు. గతేడాది పాకిస్థాన్ లో పోటెత్తిన వరదలకు 1,700 మంది చనిపోయారు. లక్షలాది మంది గూడు కోల్పోయారు. ఇదే సమయంలో వరదలకు పంటలన్నీ నాశనమయ్యాయి. ఈ ప్రభావంతో పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. సామాన్యులు కొనలేని స్థితికి నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. "పాకిస్థాన్ లో జరిగినది.. పాకిస్థాన్ తోనే ఆగిపోదు" అంటూ గతేడాది సెప్టెంబర్ లో పాక్ ప్రధాని షెబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలు హెచ్చరికల్లాంటివి. ప్రకృతి తిరిగి పోరాడుతుందని, దాన్ని అడ్డుకునేందుకు మనం సరిపోమని, ఉమ్మడి అజెండాతో ప్రపంచం కలిసి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**పేదలే బాధితులు**

"సమస్యను సృష్టించింది పేదలు కాదు.. కానీ వాతావరణ మార్పులకు బాధితులుగా మారుతున్నది మాత్రం పేదలే. వరదలు, కరవులు, ఇతర వినాశకరమైన వాతావరణ విపత్తులు.. భవిష్యత్తు ఎలా ఉంటుందో మనకు చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాయి" అని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ డైరెక్టర్ జనరల్ సునీతా నరైన్ హెచ్చరించారు.

# "ఒక్క మగాడు"

17 మంది ప్రధానులు చేయలేని పని ఒక్క మగాడు చేసి చూపించాడు. నిస్వార్థం, చిత్తశుద్ధి ఉంటే చేయలేని పని లేదు అని చేసి చూపించాడు. సమస్య వున్నప్పుడు దాట వేయకుండా, వాయిదా వేయకుండా ఎదురొడ్డి పరిష్కరించగలిగే నాయకుడే "మోడీ".

"పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం తగ్గుముఖం పట్టడంతో కాశ్మీర్ లో రాత్రి జీవితం పుంజుకుంటోంది"

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మరియు వేర్పాటువాదుల భయం కారణంగా కాశ్మీర్లోని వ్యాపారాలు రాత్రి కంటే ముందుగానే మూసివేయబడేవి. మూడు దశాబ్దాలుగా అసలు కాశ్మీర్ లో రాత్రి జీవితం అనేదే లేదు.

కాశ్మీర్ లోయలో చురుగ్గా ఉండే ఉగ్రవాదులు మరియు పాకిస్తానీ గూండాలు సహాయం తో సమాంతర వ్యవస్థను అమలు చేసే వారి సామర్థ్యం ఇటీవలి సంవత్సరాలలో విచ్ఛిన్నమైంది. ఇది కాశ్మీర్లో రాత్రి జీవితం యొక్క పునరుత్థానానికి దారితీసింది.

ఆగస్టు 5, 2019న ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా కాశ్మీర్ యొక్క అసలు వైభవాన్ని పునరుద్ధరించడం సాధ్యమైంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన ధైర్యమైన చర్య ఈ ప్రాంతాన్ని భారత యూనియన్తో సమర్థవంతంగా అనుసంధానం చేసి శాంతి వ్యతిరేక సమూహాల ఆధిపత్యానికి ముగింపు పలికింది.

ప్రస్తుతానికి, శ్రీనగర్లోని డౌన్టౌన్ అర్ధరాత్రి వరకు కార్యకలాపాలతో సందడిగా ఉంటోంది. యువత ఇప్పుడు అర్ధరాత్రి వరకు బాగా వెలుతురుతో ఉన్న స్టేడియంలలో ఫుట్బాల్, క్రికెట్ మరియు ఇతర క్రీడలను ఆడుతున్నారు. సూర్యాస్తమయంతో గతంలో ప్రబలంగా ఉండే టెర్రర్ భయం పూర్తిగా మాయమయ్యింది.

ఇప్పుడు ఆయుధాలు లేదా గ్రెనేడ్లను మోసుకుంటూ తిరిగే ఉగ్రవాదులు ఎవరూ కనిపించడం లేదు, ఎందుకంటే భద్రతా ఏజెన్సీలు వాటిపై కఠిన చర్యలు తీసుకున్నాయి. ఇప్పుడు లోయలో ఎక్కడా గ్రెనేడ్ లేదా ఎదురు కాల్పులు లేదా వేర్పాటువాద షట్డౌన్ పిలుపులు లేదా రాళ్లు రువ్వే సంఘటనలు లేవు.

సాధారణ పరిస్థితులు నెలకొనడంతో కాశ్మీర్లో ఓ సాధారణ పౌరుడు ఊపిరి పీల్చుకుంటున్నాడు. అతను తన సాధారణ పనులను నిశ్శబ్దంగా పూర్తి చేసుకుంటున్నాడు. రాత్రి జీవితం యొక్క పునరుజ్జీవనం కారణంగా వ్యాపార సంస్థలు ఇప్పుడు రాత్రి చివరి గంటల వరకు తెరిచి ఉంటున్నాయి. ఇది వ్యాపారవేత్తలకు అమ్మకాలు మరియు లాభాల మార్జిన్లను పెంచింది.

జమ్మూకాశ్మీర్ పర్యాటక శాఖ గత కొన్ని సంవత్సరాలుగా లోయకు వచ్చే సందర్శకులను రాత్రి 8 గంటల లోపే హోటళ్లలోకి వెళ్లాల్సిన అవసరం గురించి చెప్పేది. ఇప్పుడు అది లేదు అని నిర్ధారించడానికి కదులుతున్న షికారాలపై అంటే దాల్ లేక్ లో తిరిగే హౌస్ బోట్స్ లో వెలుగుతున్న లైట్లు దాల్ సరస్సును వజ్రంలా మెరిసిపోయేలా చేస్తున్నాయి. షికారా యజమానులకు ఇప్పుడు ఎక్కువ పనిదినాలు ఉన్నాయి, ఇది వారికి ఎక్కువ మంది కస్టమర్లను ఆకర్షిస్తోంది. హెరిటేజ్ టూర్లు, కళాకారుల ప్రదర్శనలు, అర్ధరాత్రి సంగీత ప్రదర్శనలు మరియు అనేక ఇతర కార్యకలాపాల కారణంగా కాశ్మీర్లోని నైట్ లైఫ్ కొత్త కోణాన్ని సంతరించుకుంది.

ఒకప్పుడు సూర్యాస్తమయం సమయంలో తలుపులు మూసుకున్న హోటళ్లు, తినుబండారాల మరియు ఫాస్ట్ ఫుడ్ స్టాండ్లు ఇప్పుడు తెల్లవారుజాము వరకు తెరిచి ఉంటున్నాయి.

ఐనాక్స్, కాశ్మీర్లో మొదటి మల్టీప్లెక్స్ను గత సంవత్సరం J&K UT లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా ప్రారంభించారు. 1990ల ప్రారంభంలో, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ లోయ వీధుల్లో కనిపించడం ప్రారంభించిన కొద్దికాలానికే, సినిమా థియేటర్లు మూసివేయవలసి వచ్చింది. ఐనాక్స్, గతంలో బ్రాడ్వే థియేటర్గా పిలువబడేది, ఇదు శ్రీనగర్లోని సోన్వార్లో ఉంది. దీనికి తోడు, గతంలో ఉగ్రవాదుల హాట్స్పాట్లుగా పరిగణించబడుతున్న దక్షిణ కాశ్మీర్లోని పుల్వామా మరియు షోపియాన్ లలో ఇటీవల రెండు మల్టీపర్పస్ సినిమా థియేటర్లు కూడా తెరవబడ్డాయి. బెదిరింపు భయం క్షీణిస్తోంది, సినిమా థియేటర్ల వంటి వినోద వేదికలు మళ్లీ తెరపైకి వస్తున్నాయి.

కాశ్మీర్ రాత్రి జీవితాన్ని పునరుద్ధరించడానికి మునుపటి రాజకీయ పాలనలు ఆసక్తి చూపకపోవడం గమనార్హం. కాశ్మీర్లో అస్థిరత మరియు ప్రజలపై పాకిస్తానీ ప్రాక్సీల ప్రయోగాలు ఆర్టికల్ 370 రద్దు వరకు J&Kను పాలించిన రాజకీయ నాయకులకు ఆమోదయోగ్యంగా కనిపించేవి.

ప్రజల మేలు కోసం బలమైన నాయకులు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోగలరు అని ఎటువంటి సందేహం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చూపించింది. 2019 నుండి, దేశవ్యాప్తంగా పౌరులందరికీ అందించబడే అన్ని సేవలను జమ్మూ మరియు కాశ్మీర్ నివాసితులకు అందుబాటులో ఉండేలా కేంద్రం నిర్ధారించింది.

J&Kలో, సామాన్యుడు ప్రధాన భూమిక తీసుకున్నాడు మరియు శాంతిభద్రతల పరిరక్షణలో అతను ముఖ్యమైన పాత్ర పోషించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేసింది. J&Kలోని ప్రజలు ఇప్పుడు పురోగతి, శాంతి మరియు శ్రేయస్సు యొక్క అంతర్భాగంగా ఉన్నారు.

పరిపాలనా వ్యవస్థ తీవ్రవాదాన్ని మరియు దానికి మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను నాశనం చేయడంపై దృష్టి పెట్టింది. ఉగ్రవాద మద్దతుదారులు ప్రస్తుతం పరిమితమై ఒంటరిగా ఉన్నారు. నయా కాశ్మీర్లోని యువకులు నగరంలోని ప్రతి విభాగంలో జరిగే వివిధ క్రీడా కార్యక్రమాలు, సంగీత ప్రదర్శనలు, ఆర్ట్ మరియు క్రాఫ్ట్ ఎగ్జిబిషన్లు మొదలైన వాటిలో పాల్గొనడం ద్వారా చివరి గంటల వరకు తమ కార్యకలాపాలను కొనసాగించవచ్చు. తమ హోటళ్లలో బస చేయడానికే పరిమితమయ్యే బదులుగా, పర్యాటకులు ఇప్పుడు కాశ్మీర్లో పర్యటించే అవకాశం ఉంది. అర్ధరాత్రి కుటుంబ విహార యాత్రలు కూడా సాధ్యమే. ప్రజలు సాను కూల వ్యత్యాసాన్ని స్పష్టంగా గమనించారు.

## ఎవర్‌గ్రాండ్ రెండేళ్ల నష్టం రూ.6 లక్షల కోట్లు




చైనా రియల్ ఎస్టేట్ దిగ్గజం ఎవర్‌గ్రాండే గత రెండేళ్లలో భారీ నష్టాలను చవిచూసింది. ఈ కాలంలో దాదాపు 81 బిలియన్ డాలర్ల (రూ.6 లక్షల కోట్లు) నష్టం వచ్చింది. మార్కెట్లో ట్రేడింగ్‌కు దరఖాస్తు చేసుకొనేందుకు వీలుగా ఈ కంపెనీ విడుదల చేసిన ఫలితాల్లో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇప్పటికే ఈ కంపెనీ చైనా చరిత్రలోనే అతిపెద్ద రుణ పునర్వ్యవస్థీకరణ పూర్తి చేస్తోంది.

ఈ కంపెనీ లెక్కల ప్రకారం 2022లో 14.8 బిలియన్ డాలర్ల నష్టం రాగా.. మిగిలిన నష్టం 2021లో వచ్చినట్లు హాంగ్‌సెంగ్ ఎక్స్ఛేంజికి వెల్లడించింది. ఈ ఫలితాలతో చైనాలో గృహ సంక్షోభం కారణంగా ఎవర్‌గ్రాండే భారీగా దెబ్బతిన్నట్లు తేలేంది. చైనా ప్రభుత్వం గృహ రుణాలపై కఠిన నిబంధనలు విధించడంతో ఈ కంపెనీ తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ నిబంధనల ప్రకారం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా రియల్ ఎస్టేట్ డెవలపర్స్ విచ్చలవిడిగా రుణాలు తీసుకోకుండా 2020లో కళ్లెం వేసింది. రుణ దాతలు ముఖ్యంగా బ్యాంక్ సూచించిన త్రీరెడ్ లైన్స్ (మూడు నిబంధనలు) దృష్టిలో పెట్టుకొని రుణాలు ఇవ్వాలని పేర్కొంది. నిబంధనలకు అనుగుణంగా ఉన్న కంపెనీలకు మరుసటి ఏడాది రుణాన్ని పెంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. ఈ సంస్థ ఆదాయం దాదాపు సగానికి పడిపోయింది. ఫలితంగా 2021లో 1.2 బిలియన్ డాలర్ల అంతర్జాతీయ రుణాల చెల్లింపులు చేయలేకపోయింది.

పలు కారణాలతో తమకు నష్టాలు వచ్చాయని సంస్థ తాజాగా ఫైలింగ్‌లో పేర్కొంది. పలు ప్రాజెక్టులు, ఆస్తుల విలువ పడిపోవడం, రుణాలు ప్రియం కావడం వంటి కారణాలతో ఈ నష్టాలు వచ్చినట్లు వివరించింది. ఒకప్పుడు చైనాలో అత్యధిక ప్రీమియంతో ఈ కంపెనీ షేర్లు ట్రేడ్ అయ్యేవి. కానీ, గతేడాది మార్చిలో ఈ షేర్ల ట్రేడింగ్‌ను సస్పెండ్ చేశారు. ఈ కంపెనీపై దాదాపు 300 బిలియన్ డాలర్ల రుణాలున్నాయి.

## మాంసం తినని.. మద్యం తాగని వారికే ఉద్యోగం

డ్రాగన్‌కు చెందిన ఓ కంపెనీ ఉద్యోగుల కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలు సామాజికమాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి.

చైనాకు చెందిన ఓ కంపెనీ అభ్యర్థుల కోసం ప్రకటన జారీ చేసింది. తమ సంస్థలో పనిచేయాలంటే పాటించాల్సిన నిబంధనల గురించి అందులో పేర్కొంది. మాంసం తినని, మద్యం తాగని, స్మోకింగ్ చేయని వారి కోసం వెతుకుతున్నట్లు తెలిపింది. కంపెనీ వెల్లడించిన ఈ కండీషన్లను కొందరు సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో.. ప్రస్తుతం ఇది చైనాలో వైరల్‌గా మారింది.

షెంజెన్‌లోని ఓ సంస్థకు చెందిన హెచ్‌ఆర్ విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగితో జరిపిన సంభాషణ గురించి ఓ అభ్యర్థి సామాజికమాధ్యమాల్లో పంచుకున్నాడు. దాంతో పాటు ఓ స్క్రీన్ షాట్‌ను పోస్ట్ చేశాడు. అందులో.. 'కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు నెలకు రూ.57,000 అందిస్తాం. అయితే అభ్యర్థులు పొగ తాగరాదు, మద్యం తీసుకోరాదు, మాంసం తినరాదు' అని ఉంది. ఆన్‌లైన్ ఇంటర్వ్యూ నిర్వహించిన సమయంలో సదరు నియామక అధికారి ప్రశ్నలకు బదులిస్తూ.. మాంసం తినకూడదా? మద్యం తాగకూడదా? అని ఓ అభ్యర్థి ప్రశ్నించాడు. దీంతో ఇంటర్వ్యూ చేసే అధికారి స్పందిస్తూ.. తాము ఎవరి హక్కులను ఉల్లంఘించేందుకు ఈ నిబంధనలు తీసుకురాలేదని, కేవలం కంపెనీ కార్పొరేట్ సంస్కృతి కోసమే వీటిని అమలు చేస్తున్నామని తెలిపారు.

ఆరోగ్యకర కార్పొరేట్ సంస్కృతిలో భాగంగానే తమ క్యాంటిన్‌లో సైతం మాంస పదార్థాలు అందించటం లేదని సంస్థకు చెందిన ఓ మహిళా ఉద్యోగి తెలిపారు. అయితే క్యాంటిన్‌లో భోజనం చేయని వారు, ఇంటి నుంచి ఆహారం తెచ్చుకొనే వారికి ఈ కార్పొరేట్ సంస్కృతి వర్తిస్తుందా? అని ప్రశ్నించగా.. వర్తించే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. అయితే.. ప్రస్తుతం ఈ జాబ్ పోస్టింగ్‌లోని నిబంధనల అంశాలు చైనా సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి.

## సచివాలయం మహిళా పోలీస్‌కు ఘన సత్కారం

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న విలేజ్ మహిళ పోలీస్ షెక్ జవేరియా ముత్యాలమ్మపాలెం గ్రామంలో ఒక బాలుడు మిసింగ్ కేసు చాక చక్యంగా చేధించినందుకు పరవాడ పోలీస్ స్టేషన్ సిఐ పి ఈశ్వరరావు సిఫార్సు మేరకు అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారి సూపరింటెండెంట్ ఉత్తమ విలేజ్ మహిళ పోలీస్‌గా ఉన్నత అధికారులచే ప్రశంసపత్రాలు అందుకునందుకు అమె సేవలకు గుర్తించి ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ ఆఫీస్ లో గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు శాలువ ,పూల మాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జీ సోమునాయుడు, ,మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు ,మరియు గ్రామ సచివాలయం సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

# గ్యాస్ లీకై కుటుంబాన్ని పోగొట్టుకున్న శ్యామ్



**రాంనగర్:** ఒకరికొకరు అన్నట్టుగా ఉండే ఆలుమగలు.. ముగ్గురు సంతానం ఏ లోటూలేకుండా హాయిగా సాగే సంసారం. కొద్దిరోజుల క్రితమే పెళ్లిరోజు.. చిన్నకుమారుడి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఆనందంగా సాగే కుటుంబంలో విధి విషాదం నింపింది. అగ్నిప్రమాదం రూపంలో భార్య, ముగ్గురు పిల్లల్ని బలితీసుకుంది. ఒంటరిగా మారిన భర్తకు భార్య చివరి మాటలు.. పిల్లల ఆటపాటలే జ్ఞాపకాలుగా మిగిలాయి. ఈనెల 11న దోమల్‌గూడలోని ఇంట్లో గ్యాస్‌సిలిండర్ లీకై మంటలంటుకున్న ఘటనతో శ్యామ్ దిక్కుతోచనిస్థితిలో ఉన్నారు.

**పప్పా అంటూ చేతులు చాచినా..**

పిల్లలంతా ఒక వార్డులో, భార్య మరో అంతస్తులో చికిత్స పొందుతున్నారు. మరునటిరోజు కూతురు శరణ్య(7) కన్నుమూసింది. ముఖం కాలిపోవడంతో చూడలేని స్థితిలో చిన్నకొడుకు విహాన్(4)ను ఎలాగైనా రక్షించుకోవాలనుకున్నా. ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, పద్మారావుగౌడ్ ధైర్యం చెప్పడంతో ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చా. 14న భార్య ధనలక్ష్మి, అత్తమ్మ పద్మ, పెద్దకొడుకు అభినవ్(8) ఇకలేరని తెలియగానే నా జీవితం ముగిసిపోయిందనుకున్నా. 15న అత్తమ్మ చెల్లెలు నాగమణి మృతిచెందింది. ఆదివారం ఉదయం విహాన్ అని పిలవగానే అతికష్టం మీద కళ్లు తెరిచి చూశాడు. పప్పా అంటు చేతులు లేపడానికి ప్రయత్నించాడు. నాకు ఏడుపాగలేదు. 6 రోజులకు కళ్లు తెరిచాడని ఎత్తుకోవడానికి వెళ్తే కొద్దినిమిషాలకే తుదిశ్వాస విడిచాడు. ప్రస్తుతం నాగమణి భర్త ఆనంద్ గాంధీలోనే ఉన్నాడు. ఇంత జరిగినా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

పద్మారావునగర్ స్కందగిరి సమీపంలో శ్యామ్ నివాసం. తొమ్మిదేళ్ల క్రితం దోమల్‌గూడకు చెందిన ధనలక్ష్మితో వివాహమైంది. పెద్దకొడుకు అభినవ్(8), కూతురు శరణ్య(7), చిన్నకుమారుడు విహాన్(4). గత నెలలోనే చిన్నబిడ్డ పుట్టినరోజు చేశారు. దోమల్‌గూడలో ఉండే అత్తమ్మ పద్మ ఫోన్ చేసి బోనాల పండుగకు రమ్మనడంతో భార్య, పిల్లల్ని ఈ నెల 7న సాయంత్రం ఇంటి వద్ద వదిలివెళ్లాడు. 11న ఉదయం 11 గంటల సమయంలో భార్య ధనలక్ష్మి ఫోన్ చేసి త్వరగా వస్తే కుటుంబమంతా కలసి బోనాలు తీసుకొని గుడికి వెళ్దామంటూ చెప్పింది. ఇంటి నుంచి శ్యామ్ బయల్దేరుతున్న సమయంలోనే పిడుగు లాంటి వార్త. గ్యాస్‌లీకై మంటలంటుకున్న ప్రమాదంలో ఇంట్లో వాళ్లందరూ గాయపడ్డారంటూ అట్నుంచి సమాచారం. అప్పటికే పోలీసులు అంబులెన్స్‌లో క్షతగాత్రులను గాంధీకి తరలిస్తున్నారని చెప్పాడు. ఒళ్లంతా మంటలు పుడుతున్నాయని.. ఫ్యాన్ వేయమంటూ అరుస్తుంటే తట్టుకోలేక పోయానని కన్నీరు పెట్టుకున్నారు. తాగడానికి నీళ్లు కావాలని అడిగినపుడు చూస్తే ముఖాలు గుర్తుపట్టలేనంతగా ఉన్నాయన్నారు.

# కేరళ మాజీ సీఎం ఊమెన్ చాందీ కన్నుమూత



బెంగళూరు: కేరళ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఊమెన్ చాందీ(79) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు ధ్రువీకరించారు. గతంలో గొంతు సమస్యలతో ఆయన ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. అనంతరం ఉత్తమ చికిత్స కోసం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు.

ఊమెన్ చాందీ 1943 అక్టోబరు 31న కొట్టాయం జిల్లాలోని కుమరకోమ్ గ్రామంలో జన్మించారు. సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన చాందీ.. తన నిజాయతీ, చిత్తశుద్ధితో పార్టీ అధినాయకత్వానికి విశ్వాసపాత్రుడిగా నిలిచారు. 27 ఏళ్ల వయసులో పూతుపల్లి నుంచి 1970లో తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధించారు. తర్వాత ఎన్నడూ వెనుదిరిగి చూసుకోలేదు. ఆయన 12 సార్లు ఎమ్మెల్యేగా గెలవగా.. అన్నిసార్లూ పూతుపల్లి నియోజకవర్గం నుంచే విజయం సాధించారు. చాందీ 1977లో కె.కరుణాకరన్ కేబినెట్‌లో తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

రెండుసార్లు (2004- 2006, 2011-2016) ముఖ్యమంత్రిగానూ పనిచేశారు. ఐదు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న ఆయన ఏనాడూ పార్టీ మారలేదు.

# జమ్మూకశ్మీర్‌లో ఆపరేషన్ త్రినేత్ర-2

## నలుగురు ఉగ్రవాదుల హతం



జమ్మూ కశ్మీర్‌లో భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ త్రినేత్ర-2 సత్ఫలితాలను ఇస్తోంది. ఇప్పటి వరకు నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం రాత్రి 11.30 సమయంలో భద్రతా దళాలు సింధార ప్రాంతంలో డ్రోన్లను ఎగురవేసి గస్తీ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. మంగళవారం ఉదయం వరకు భారీగా కాల్పులు చోటు చేసుకొన్నాయి. ఈ ఆపరేషన్‌ను భారత సైన్యం ప్రత్యేక దళాలు, రాష్ట్రీయ రైఫిల్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టాయి.

పూంఛ్‌లోని సురాన్ కోట్ సమీపంలో సింధార, మైదాన గ్రామాల్లో నలుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సైన్యం పేర్కొంది. వీరి వద్ద ఏకే-47 తుపాకులు, పలు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారు. వీరు రాజౌరీ, పూంఛ్ ప్రాంతాల్లో భారీగా దాడులు చేయడానికి వచ్చినట్లు వెల్లడించారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో విదేశీయులున్నట్లు సైన్యం తెలిపింది. వీరి స్థావరంలో గ్రనేడ్లు కూడా ఉన్నట్లు వెల్లడించింది. తాజాగా ప్రత్యేక దళం, సైన్యం కాలా ఝూలా అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. దీంతోపాటు పూంఛ్ ప్రాంతంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు.

**పాక్ మహిళను ప్రశ్నిస్తున్న పోలీసులు**

పూంఛ్‌లో ఏప్రిల్‌లో భింబర్ గలీ నుంచి సాంగియోట్‌కు ఇఫ్తార్ విందు కోసం పండ్లను తీసుకెళుతున్న సైనిక వాహనంపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు జవాన్లు మరణించారు. జైషే, లష్కరే సంస్థల క్షేత్రస్థాయి ఉగ్రవాదులు కలిసి దాడి చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. ముష్కరులు సాయుధ కవచాన్ని చీల్చగలిగే సామర్థ్యమున్న ఉక్కు బుల్లెట్‌లను వినియోగించినట్లు ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఆ తర్వాత కూడా ఈ ప్రాంతంలో ఉగ్రదాడులు జరిగాయి.

### పీఎస్‌కు వెళ్లి బతిమిలాడిన మహిళా ఎస్సై

## నకిలీ సర్టిఫికెట్ల దందాలో మహిళా ఎస్సై భర్త

**హైదరాబాద్:** నేరం చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిన పోలీసులు.. తమ అనుకున్న వారిని మాత్రం వదిలేస్తున్నారు. తాజాగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆర్జీఐఏ ఠాణాలో నకిలీ సర్టిఫికెట్ల దందాలో ప్రమేయమున్న వ్యక్తి పేరు బయటపడకుండా చేసిన వ్యవహారమే ప్రత్యక్ష ఉదాహరణ. నిందితుడు ఒక మహిళా ఎస్సై భర్త కావడమేనన్న ఆరోపణలొస్తున్నాయి.

**అసలు కేసు ఇదీ..**

మూడు నెలల క్రితం శంషాబాద్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగి నాగేశ్వరరావు దూరవిద్యలో ఎంఎస్సీ కోర్సు చేసేందుకు తన సహోద్యోగి సాయిబాబును అడిగాడు. వీరిద్దరూ కలిసి ఓ కార్పొరేట్ కళాశాలలో పీఆర్‌వోగా పనిచేస్తున్న కొత్తపేటకు చెందిన సిద్ధు యాదవ్(36)ను, హయత్‌నగర్‌కు చెందిన బి.శివశంకర్‌రెడ్డి(47)ని, సరూర్‌నగర్‌కు చెందిన బి.దేవేందర్‌రెడ్డి(42)ని కలిశారు. సర్టిఫికెట్ ఇప్పిస్తానంటూ అడ్వాన్సు కింద రూ.40 వేలు తీసుకున్నాడు. జులై తొలివారంలో రెండు ఎంఎస్సీ కెమిస్ట్రీ పట్టాలు ఇచ్చారు. పరీక్షలు రాయకుండానే పత్రాలు ఎలా ఇచ్చారనే అనుమానంతో నాగేశ్వరరావు, సాయిబాబు వాటిని తనిఖీ చేయగా నకిలీవని తేలింది. వారు ఈ నెల 12న ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సదరు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ముగ్గురూ మరోవ్యక్తి పేరు చెప్పారు. ఇక్కడే సైబరాబాద్ పరిధిలో పనిచేసే ఓ మహిళా ఎస్సై రంగ ప్రవేశం చేశారు.

**నేరుగా వెళ్లి.. బతిమాలి**

ఈ నకిలీ సర్టిఫికెట్ల దందాలో మహిళా ఎస్సై భర్త సైతం మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్లు మిగిలిన ముగ్గురూ పోలీసుల ముందు అంగీకరించారు. పోలీసులు విచారించేందుకు ప్రయత్నించగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్జీఐఏ పోలీసుల్ని సంప్రదించారు. నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తన భర్త పాత్ర వెలుగులోకి రాకుండా చూడాలంటూ బతిమిలాడినట్లు సమాచారం. కేసు నమోదవ్వకుండా చూడాలంటూ వేడుకోవడంతో పోలీసులు నిందితుని పేరు తొలగించి మిగిలిన ముగ్గురిపైనే కేసు నమోదు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ముగ్గురిని అరెస్టు చేసి స్టేషన్ బెయిలు ఇచ్చి వదిలేశారు. వాస్తవానికి ఈ కేసులో ఉస్మానియా డిగ్రీ, పీజీ సర్టిఫికెట్లు-38, జేఎన్‌టీయూ బీటెక్ పట్టాలు- 05, ఆంధ్రా, ఆచార్య నాగార్జున, కృష్ణ దేవరాయ, కాకతీయ, వెంకటేశ్వర యూనివర్సిటీలు, కొలరాడో స్టేట్ ఆఫ్ యూనివర్సిటీ, ఇందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన సర్టిఫికెట్లు పట్టుబడ్డాయి. డబ్బులిస్తే అంగట్లో సరకులా ధ్రువీకరణ పత్రాలు విక్రయించే వ్యక్తుల్ని స్టేషన్ బెయిలు ఇవ్వడం విస్మయానికి గురిచేస్తోంది.

## శివాలయంకి వెళ్లే రహదారిని బాగుచేయించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హుకుంపేటఅల్లూరి సీతారామ రాజు జిల్లా హుకుంపేట మండలం గడికించు మండ పంచాయితీ వీధిలో వెళ్లే రహదారి మూడు రోజులు వర్షం కారణంగా గొచ్చుకొని పోయింది ఎన్నో సంవత్సరాలుగా శివాలయం వీధి కి వెళ్లే రహదారి బాగులేదని సీసీ రోడ్డైన మంజూరు చేయాలని ప్రభుత్వము దృష్టికి అలాగే ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకొని పోయాము అయినప్పటికీ స్పందించలేదు ఎన్నో సంవత్సరాలుగా శివాలయం వీధి రోడ్డు పరిస్థితి ఇలానే ఉంది ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఎమ్మెల్యేలు మారుతున్నప్పటికీ మా గిరిజనుల గ్రామాల పరిస్థితి ఇలాగే ఉందని గ్రామ ప్రజలు తెలియజేశారు తక్షణమే ఎమ్మెల్యే గారు స్పందించి శివాలయం వీధికి వెళ్లే రహదారి బాధ్యత తీసుకొని రోడ్డు నిర్మాణం చేయించాలని గిరిజన గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆశావర్కర్స్‌పై పనిభారం తగ్గించాలని, వేధింపులు ఆపాలని,

# జాబ్‌చార్ట్ ఇవ్వాలని డిఎం, హెచ్‌ఓ ఆఫీసు వద్ద ధర్నా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆశా వర్కర్స్‌కి సంబంధం లేని పనులు చేయించరాదని, వెంటనే జాబ్ చార్ట్ విడుదల చేయాలని, బీచ్ క్లీనింగ్ ప్రొగ్రామ్ నుండి ఆశాలను మినహాయించాలని, అధికారుల బెదిరింపులు, వేధింపులు ఆపాలని, ఆన్లైన్ వర్క్స్ భారాన్ని తగ్గించాలని, ఆన్లైన్ లేదా రికార్డ్స్ ఒక పని ఒక్కసారి మాత్రమే చేసేలా చూడాలని, నాణ్యమైన సెల్ ఫోన్స్, 4 జి సిమ్స్ ఇవ్వాలని, ఆశాల బదిలీలను చేపట్టాలని, ప్రతి వెయ్యి జనాభాకు ఒక ఆశాను నియమించాలని, ప్రభుత్వమే రికార్డులు సరఫరా చేయాలని, ప్రశూతి సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చేయాలని, సచివాలయాల డ్యూటీలను రద్దు చేయాలని, రిజిస్టర్‌లో ప్రతిరోజు సంతకాలు చేయించడం వెంటనే ఆపాలని. పిహెచ్‌సికి పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టిఎ, డిఎ లు ఇవ్వాలని లేదా నెలకు 4,5 సార్లు పిహెచ్‌సిలకు ఆశా వర్కర్స్‌ను పిలిపించడం ఆపాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విశాఖ జిల్లా డిఎం, హెచ్‌ఓ ఆఫీసు వద్ద జోరు వానలోధర్నా జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం 10వేలరూ,లు గౌరవ వేతనం ఇస్తున్నామనే పేరుతో ఆశావర్కర్స్‌తో గొడ్డుచాకిరి చేయిస్తోంది. 24గంటలు డ్యూటీ చేయాలని ఆదేశిస్తోంది. ఆన్‌ల్కైన్ వర్క్ చేయడానికి వీలులేని 2జి సెల్‌ఫోన్స్ ఇచ్చి తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తోంది. 26 రకాల రికార్డులను వ్రాయమని ఆదేశిస్తోంది. ఒక్క రికార్డు బుక్ కూడా ప్రభుత్వం గత 14సం॥రాలుగా సరఫరా చేయటం లేదు. సెల్‌ఫోన్ పనిచేయకపోతే సొంత డబ్బులు పెట్టి కొత్త సెల్ ఫోన్ కొనుక్కోమని అధికారులు వేధిస్తున్నారు. సంబంధం లేని అనేక పనులు చెబుతున్నారు. పని సక్రమంగా లేకపోతే మెమోలు ఇస్తామని, వేతనాలు కట్ చేస్తామని, ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారు. "ఏ పని మాదో, ఏ పని మాదికాదో", మాకు స్పష్టతలేదు. కావున తక్షణం జాబ్‌చార్ట్ విడుదల చేయాలని కోరుతున్నాం. సచివాలయంలో ఆశా వర్కర్స్ ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉండాలని నియామాన్ని రద్దు చేయాలని రిజిష్టర్లలో సంతకాలు ఆపేయాలని కోరుతున్నాము. ఆశా వర్కర్స్‌కు ప్రశూతి సెలవులు లేవు. మెడికల్ లీవ్‌లు, సాధారణ సెలవులు లేని కారణంగా సెలవు కావాలంటే తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. సెలవులు కోసం అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసివస్తుంది. ప్రమాదాలు జరిగితే సెలవులు లేని కారణంగా వేతనం కోల్పోవలసివస్తుంది. వైద్య ఖర్చులు ఆశానే భరించాల్సి వస్తోంది. అందుకనే ప్రమాదభీమా 10లక్షల రూ.లు గ్రూప్ ఇన్స్యూరెన్స్ చేయించాలని కోరుతున్నాం. అన్ని రకాల సెలవులు వర్తింప చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఆశా వర్కర్స్ సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసి విధులు నిర్వహిస్తున్నారు. వారి స్థానికత ఆధారంగా బదిలీలు చేపట్టాలని కోరుతున్నాం. ఆశాల ఖాళీలు భర్తీ చేసేటప్పుడు ముందు బదిలీలు నిర్వహించాలని కోరుతున్నాం. అలాగే ప్రతి వెయ్యి జనాభాకు ఒక ఆశా వర్కర్‌ను నియమించి పనిభారం తగ్గించాలని కోరుతున్నాము. ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్‌లను తక్షణం పరిష్కరించాలని మా రాష్ట్ర నాయకత్వంతో చర్చించాలని కోరుతున్నాము. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

అనంతరం డిఎం, హెచ్‌ఓ గారు ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ తన పరిధిలో వున్న సమస్యలన్నింటీని పరిష్కరిస్తానని, ఆశాలకు సంబంధం లేని పనులు చేయవద్దునని తెలిపారు. ఈ ధర్నాకు సంఘీభావంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్, కార్యదర్శి జి.అప్పలరాజు, ఐద్వా సహాయ కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడారు.

ఈ ధర్నా కార్యక్రమానికి పి.మణి, ఎస్.పద్మ, వి.మేరీ, వై.సీతారత్నం, అనురాధా, ఆదిలక్ష్మి, అన్నపూర్ణ, భారతి, భాను, హేమలత, కుమారి, లక్ష్మీ, వై.పద్మ, రవణమ్మ, రేణుక, సన్యాసిపైడమ్మ, సరస్వతీ, సరోజిని, శ్యామల, సుజాత, వరలక్ష్మి, విజయలక్ష్మి, డయనా, దేవి, కనకరత్నం, లీలా, సత్యవతి, ఎర్రయమ్మ, ఉమ తదితరులు నాయకత్వం వహించారు.

## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికహారం అందజేత



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** కొ గుంట పంచాయతీ శివారు బుడ్డిబంధ అంగన్వాడి కేంద్రంలో లబ్ధిదారులకు సంపూర్ణ పోషకాహారాన్ని సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ,బాలింతలు ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే బిడ్డ కూడా ఆరోగ్యవంతులుగా ఉండి అనారోగ్యానికి గురికాకుండా మంచి ఎదుగుదల పిల్లల్లో కనిపిస్తుందన్నారు .ప్రభుత్వం వీరి గురించి ప్రత్యేకమైన పోషకాహారాన్ని అందిస్తుందన్నారు .వాటిని ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు .తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు అదేవిధంగా ఈ కేంద్రాల ద్వారా లభిస్తున్న పోషకాహారాన్ని తీసుకున్నట్లయితే చాలా మేలు చేకూరుతుందన్నారు తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండడంతో పాటు మంచి ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందన్నారు. పిల్లలు చురుకుదనం, మైండ్ మెచ్యూరిటీ, గ్రాస్ పింక్ పవర్ పెరుగుతాయన్నారు. అలాగే తల్లి పాలు కూడా బిడ్డకు చాలా అవసరం అన్నారు. పట్టు పాలు కు దూరంగా ఉండాలని తల్లిపాలే బిడ్డకు చాలా ముఖ్యమని తెలిపారు .ఈ కార్యక్రమంలో గృహసారథి రొబ్బా వీరభద్ర రాజు, అంగన్వాడీ కార్యకర్త రవణమ్మ, ఆశ లక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు... ఎమ్మెల్యే అదీప్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ గ్రామ సచివాలయం 1,2 వద్ద మంగళవారం సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు, ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు పాల్గొని దీనిలో భాగంగా 11 రకాల సేవలకు దరఖాస్తు చేసుకున్న వారికి పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో అరుహులైన కుటుంబాలకు మేలు చెయ్యడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు .ప్రజల వద్దకే పాలన తీసుకురావాలనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ మరియు వాలంటరీ వ్యవస్థను ప్రారంభించి నూతన శకానికి నాంది పలికిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించడమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ సురక్ష ఇంచార్జి కోటన రాము, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, సర్పంచులు చింతకాయల సుజాత ముత్యాలు, పెదిశెట్టి పూజ శేఖర్, వాడచీపురుపల్లి ఎంపీటీసీ గెడ్డం పుష్ప చంద్రరావు, పరవాడ ఉపసర్పంచ్ బండారు రామారావు, ఎంపీడీవో హేమ సుందరరావు, తహసిల్దార్ కనకరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, వై.సి.పి నాయకులు బొడ్డపు చిన్నారవు, భాస్కర్, బండి ముత్యాలు, దలయి రాము, తిక్కడ సత్యనారాయణ, బండారు కృష్ణ బాబు, నాయకులు, అధికారులు, గ్రామ వాలంటీర్ లు, సచివాలయం సిబ్బంది , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్‌లో ప్రధాని.. ఆనందంలో భారతీయ కుటుంబం



దుబాయ్: సాధారణంగా దేశాన్ని పాలించే పాలకులు కట్టుదిట్టమైన భద్రతా సిబ్బంది మధ్య బయటకు వస్తారు. సామాన్య ప్రజలు వారిని కలవాలంటే ఎన్నో అపాయింట్‌మెంట్లు కావాలి. చెకింగ్‌లను దాటుకుని వెళ్లాలి. కానీ ఇవేవీ లేకుండానే దుబాయ్‌లో ఓ భారతీయ వ్యాపారవేత్త కుటుంబానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రధానితో మాట్లాడే అవకాశం లభించింది. దీంతో ఆ కుటుంబం సంభ్రమాశ్చర్యాలకు గురైంది. అసలేం జరిగిందంటే..?

ముంబయికి చెందిన భారతీయ వ్యాపారవేత్త, వెల్త్ రీసెర్చ్ ఏజెన్సీ హురున్ ఇండియా వ్యవస్థాపకుడు అనాస్ రెహమాన్ జునైద్, అతని కుటుంబం ఇటీవల దుబాయ్‌ను సందర్శించడానికి వెళ్లింది. గత శనివారం వారు స్థానిక అట్లాంటిస్ ది రాయల్ హోటల్‌కు వెళ్లారు. అక్కడ 22వ అంతస్తుకు వెళ్లేందుకు ఎలివేటర్ (లిఫ్ట్) ఎక్కగా.. ఉన్నట్టుండి యూఏఈ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ అక్కడకు వచ్చారు. సాధారణంగా ప్రధానులు మాల్స్, హోటల్స్‌కు వస్తే అక్కడ సెక్యూరిటీని పెంచుతారు కదా..! కానీ, అవేమీ లేకుండానే మక్తూమ్ ఓ సామాన్య పౌరుడిలా వచ్చారు. లిఫ్ట్‌లో జునైద్ కుటుంబం ఉన్నా.. వారిని బయటకు పంపకుండా ప్రధాని కూడా లోపలికి వెళ్లారు. దేశ పాలకుడు తమ పక్కన లిఫ్ట్‌లో ఉండేసరికి జునైద్ కుటుంబం ఆశ్చర్యపోయింది. ఈ ఫొటోలను జునైద్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ తన ఆనందాన్ని పంచుకున్నాడు.

'అంత గొప్ప వ్యక్తి మాతో కలిసి లిఫ్ట్‌లో రావడం మా జీవితంలో మరిచిపోలేనిది. ఆయన చాలా నిరాడంబరమైన వ్యక్తి. మాతో సరదాగా మాట్లాడారు. మా పిల్లలతో 'నేను ఎవరో మీకు తెలుసా?అని అడిగారు. స్నేహపూర్వకంగా దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. నా భార్య సెల్ఫీ అడగగానే నో చెప్పకుండా మాతో కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. మా కుటుంబ వివరాలు అడిగారు. అసలు ఆయనను కలిసి మాట్లాడిన విషయం ఇప్పటికీ నమ్మలేకపోతున్నాం. ఆయన ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటారని విన్నాం కానీ మేము దాన్ని స్వయంగా చూశాం. ఈ పర్యటన మా జీవితంలో మరిచిపోలేని మధురమైన జ్ఞాపకం' అని జునైద్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## రాష్ట్రస్థాయి వుషు పోటీలలో పథకాలు సాధించిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర స్థాయి వుషు(చైనిస్ మార్షల్ ఆర్ట్స్) పోటీలలో పథకాలు సాధించిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం ప్రిన్సిపల్ ఎం సీతాలక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ నెల 15, 16 తేదీలలో రాష్ట్ర వుషు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళం లో జరిగిన సబ్ జూనియర్, జూనియర్ వుషు ఛాంపియన్ షిప్ లో సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు సబ్ జూనియర్ విభాగంలో యువరాజ్ సింగ్ అండర్ 48కేజీ సిల్వర్ మెడల్,

నిత్య శ్రీ న్యాకర్ - అండర్ 52కేజీ- బ్రంజ్ మెడల్ జూనియర్ విభాగంలో.షాగున్ పాత్రో అండర్48కేజీ గోల్డ్ మెడల్, హిమనిషి పార్మర్ అండర్ 45కేజీ గోల్డ్ మెడల్,అర్పిత పాత్రో - 52కేజీ సిల్వర్ మెడల్, సాత్విక్ సిధార్థ - అండర్ 48కేజీ- బ్రంజ్ మెడల్ సాధించారని స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధు బాబు తెలిపారు. పాఠశాల సీఈఓ కె. నిశంత్ మాట్లాడుతూ బహుళ ఉపయోగకారి అయినా ఈ వుషు క్రీడ కు చాలా ప్రాధాన్యత ఉందని ఆత్మరక్షణతో పాటు ఉన్నత విద్య, ఉద్యోగలలో స్పోర్ట్స్ కోటాలో ఈ ధ్రువపత్రంలు ఉపయోగ పడతాయని అన్నారు. కోచ్ రమ్య శిక్షణలో అరితేరిన ఈ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రానిస్తారనీ ధీమా వ్యక్తం చేశారు.వీరిని ప్రోత్సహించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఫిట్నెస్ కోచ్ లు మనీష్, బషీర్, రాజేష్, కృష్ణవేణి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## బాల్యం నుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

### రవీంద్రభారతి పాఠశాలలో బాధ్యతల వితరణ దినోత్సవ వేడుకలు




**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం రవీంద్రభారతి పాఠశాలలో బాధ్యతల వితరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై జి.ధనుంజయనాయుడు ముఖ్య అతిధిగా హాజరై పాఠశాలలో ఎంపిక చేయబడిన కేబినేట్ మెంబర్లకు, హౌస్ కెప్టెన్స్‌కు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే బాలబాలికలకు క్రమశిక్షణ అలవర్చుకొని, మంచి విద్యార్థులుగా నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటూ భావిభారత పౌరులైన మీరు ఒక లక్ష్యాన్ని నిర్ధారించుకొని ఉన్నత విలువలతో క్రమశిక్షణతో మంచిగా చదువులో రాణించాలన్నారు. తల్లిదండ్రులనూ పెద్దలనూ ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను గౌరవించాలన్నారు. ప్రతీ పౌరుడు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించి హెల్మెట్ తప్పక ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్, జిఎం రమ్య, ఏజిఎం జివిఎస్.మూర్తి, డీఐ సిహెచ్.గోవింద, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. జోనల్ ఇన్‌చార్జ్ వెంకటేష్ నూతన కేబినెట్ మెంబర్స్‌కు నూతన శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు శంకర్ ఫౌండేషన్‌లో ప్రొఫెషనల్ డెవలప్ మెంట్ ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గుడివాడ అమర్నాథ్ , మినిస్టర్ ఫర్ ఇండస్ట్రీస్ , ఇన్వెస్ట్మెంట్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ , కామర్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శంకర్ ఫౌండేషన్‌లో నూతనముగా నిర్మించుకున్న " ఆత్మకూరు యశోద సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ డెవలప్ మెంట్" బుధవారం ప్రారంభోత్సవం చేస్తారు . ఈ కార్యక్రమములో పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ విశిష్ట అతిధిగా పాల్గొంటారు.

## ప్రాధాన్యతా భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలపు సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాల భవన నిర్మాణాల పురోగతిపై పాడేరు డివిజన్ అధికారులతో బౌతికంగాను, రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సోను సమీక్షించారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయ భవన నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణాలకు రూ.2 కోట్ల 30లక్ష 68 వేల బిల్లులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఎక్కడా పెండింగ్ బిల్లులు లేకుండా పూర్తిచేసిన పనులకు వెంటనే బిల్లులు పెట్టి కాంట్రాక్టర్లకు చెల్లించాలని స్పంష్టం చేసారు. శ్రీ నిర్మాణాలు తుది దశకు చేరిన భవనాలను వచ్చే నెలాఖరు నాటికి త్వరితగతిన పూర్తి చేసి భవనాలు సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. కాంట్రాక్టర్లకు ఫైనల్ బిల్లు చెల్లింపులకు అవసరమైన ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. పాడేరు మండలం దేవాపురం రైతు భరోసా కేంద్రం పనులు జాప్యంపై సంబంధిత అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసారు. కాంట్రాక్టలకు రెండు భవనాలకు మించి పనులు అప్పగించ వద్దన్నారు. అడ్వాన్సులు తీసుకుని పనులు చేయని కాంట్రాక్టర్ల పైచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవన నిర్మాణాలకు రెండు వందల సిమెంటు బస్తాలు వరకు బయట కొనుగోలు చేయడానికి అనుమతించారు.ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పిఓ, వి. అభిషేక్, రంపచోడవరం పి. ఓ, సూరజ్ గనోరే, పంచాయతీ రాజ్ పి. ఐ. యు, ఇ ఇ, కె. లావణ్యకుమార్, పంచాయతీ రాజ్ ఇ ఇ, టి. కొడయ్య పడాల్, డి ఇలు, ఎ. ఈలు తదితరులు పాల్గొన్నారు.

## "జగనన్న తోడు" ఏడవ విడత రుణ సాయం విడుదల.

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న తోడు పథకం ద్వారా 2023 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా ఏడవ విడత రుణ సాయం చేసే కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5.10 లక్షల మందికి గాను రూ . 549.70 కోట్లు రుణ సాయం , గత ఆరు నెలలకు వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ. 11.04 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 22,573 మంది లబ్ధిదారులకు జగనన్న తోడు పథకం కింద రూ. 24.31 కోట్లు రుణ సాయం లబ్ధి చేకూరింది. అదేవిధంగా జిల్లాలో రుణ సాయం సక్రమంగా చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ క్రింద మొత్తం 18,182 మందికి గాను రూ.43.32 లక్షలు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ చిరు వ్యాపారాలు , సాంప్రదాయ వృత్తి దారులు , తోపుడు బండ్లపై, బుట్టల్లో సరుకులు అమ్మేవారు, ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేసేవారు , సైకిల్ , వాహనాలపై వస్తువులు అమ్మేవారు , కొండపల్లి, ఏటికొప్పాక కొయ్యబొమ్మల లాంటి సాంప్రదాయ హస్తకళలపై ఆధారపడే వారికి రూ.10వేల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నామని పేర్కొన్నారు.



జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పథకాలు అందిస్తోందని, వీటి వల్ల చాలా మందికి ప్రయోజనం కలుగుతోందన్నారు. జగనన్న తోడు 2022-23 ఆర్థిక సంవత్సరం ఫేస్-%ఎ××% ఋణాల పంపిణీ, లబ్ధిదారులకు వడ్డీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జగనన్న తోడు పథకం కింద అర్హత కలిగిన చిరు వ్యాపారులకు రూ.10 వేలు రుణం లభిస్తుందన్నారు. అధిక వడ్డీ భారం నుంచి చిరు వ్యాపారులను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. పూర్తి వడ్డీ భారం ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ పథకం వల్ల ఒకరి క్రింద పనిచేసే స్థాయి నుంచి సొంతంగా వ్యాపారం చేసుకొనే స్థాయికి ఎదగడం జరిగిందన్నారు . జిల్లాలో మొత్తం 22,573 మంది లబ్ధిదారులకు రూ.24.31 కోట్లు రుణం మంజూరయిందన్నారు. జిల్లాలో సకాలంలో రుణాలు చెల్లించిన 18,182 మందికి రూ.43.32 లక్షలు వడ్డీ జమ చెయ్యడం జరిగిందన్నారు. సకాలంలో చెల్లించిన వారికి ఏటా మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకూ వడ్డీలేని రుణాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.

భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సచివాలయాల ద్వారా అర్హులను గుర్తించి నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేసి పథకాలను పారదర్శకంగా అమలు చెస్తున్నట్లు వివరించారు.

దక్షిణ నియోజకవర్గం అల్లిపురం నుంచి లబ్దిదారిని తాడి అనురాధ వీడియో కాన్సరెన్సు ద్వారా ముఖ్యమంత్రితో మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కూలి పనులు లేక కుటుంబ పోషణ కష్టంగా మారిందని, అలాంటి సమయంలో కూడా ఈ పథకాన్ని అందించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారన్నారు. చిరు వ్యాపారుల కోసం మ్యానిఫెస్టో లో లేని పథకాన్ని కూడా తీసుకురావడం జరిగిందన్నారు. తనకు అమ్మఒడి, పిల్లలకు విద్యాదీవెన, భర్తకు షాపు పెట్టుకోవడానికి చేదోడు అందించారన్నారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న జగనన్న సురక్ష ద్వారా అర్హత కలిగి పథకాలు అందలేని వారి అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమం అనంతరం భీమిలి నుంచి వచ్చిన లబ్ధిదారిని కె.కళ్యాణి మట్లాడుతూ చిన్నషాపు తీసుకొని టైలరింగ్ చేసుకుంటునట్లు చెప్పారు. జగనన్న తోడు పథకం క్రింద రూ.10 వేలు తీసుకొని టైలరింగ్ సంబంధించి కొన్ని వస్తువులు అమ్మకం చేపట్టడం జరుగుతుందన్నారు. తను స్వయం సహాయక సభ్యురాలిగా కూడ రుణం పొందడం జరుగుతుందన్నారు.

దక్షిణ నియోజకపర్గం తాడివీధి నుంచి లబ్దిదారిని టి.లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వమే వడ్డీ లేకుండా ఆర్థిక సాయం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం వడ్డీ వ్యాపారుల బాధ తప్పిందన్నారు. తమ కుటుంబానికి తోడుగా ఉన్న జగనన్నకు రుణపడి ఉంటామన్నారు.

కాగా జగనన్న తోడు లబ్ది విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం విశాఖపట్నం జిల్లాలో 22,573 మంది లబ్ధిదారులకు మంజూరైన ఋణం రూ.24.31 కోట్లు, సకాలంలో ఋణం చెల్లించిన 18,182 మందికి వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ.43.32 లక్షల మొత్తాన్ని మెగా చెక్కుల రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో జివియంసి కమీషనర్ సియం సాయికాంత్ వర్మ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి , గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, డిఆర్డీఏ పి.డి శోభారాణి , గ్రామ ,వార్డు సచివాలయాలు జిల్లా ఇంచార్జి అధికారి పూర్ణిమ దేవి ,బ్యాంక్ అధికారులు, ఇతర పలువురు మహిళా లబ్దిదారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎంవి నిబంధనలను ఉల్లంగించిన వారిపై 609 కేసులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు పోలీసులు ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 609 కేసులు నమోదు చేసి తద్వారా ఒక లక్ష 55 వేల 525రూపాయలు జరిమానా విధించారు. అలాగే సబ్బవరం మండలం, బాటజంగాలపాలెం గ్రామ సమీపంలో ముందస్తు సమాచారం మేరకు ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బంది తో కోతాట( జూదం) ఆడుతున్న వారిపై దాడి చేసి, 8మంది నిందితులను అరెస్ట్ చేసి, 2,720 రూపాయలనగదు, పేక ముక్కలను సబ్బవరం పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.

ఎస్.రాయవరం మండలం, గుర్రాజుపేట గ్రామ సమీపంలో ముందస్తు సమాచారం మేరకు ఎస్సై ప్రసాద రావు సిబ్బంది తో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి, 5 గురు నిందితులను అరెస్ట్ చేసి, 2,780 రూపాయల నగదు , పేక ముక్కలను ను స్వాధీనం చేసుకున్న ఎస్.రాయవరం పోలీసులు. పాయకరావుపేట మండలం, రాజానగరం గ్రామ సమీపంలో ముందస్తు సమాచారం మేరకు ఎస్సై జోగారావు సిబ్బంది తో కోడి పందాలు ఆడుతున్న వారిపై దాడి చేసి, 4గురు నిందితులను అరెస్ట్ చేసి400 రూపాయలు ఒక పందెంకోడిని పాయకరావుపేట పోలీసులుస్వాధీనం చేసుకున్న

కశింకోట పిఎస్ పరిధిలో మొబైల్ ప్రచార వాహనం ద్వారా బాయ్స్ హై స్కూల్, విశ్వభారతి స్కూల్, కేంబ్రిడ్జ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులకు మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై వీడియోలు ప్రదర్శించి అవగాహన కల్పించారు.

జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 11 కేసులు నమోదు చేసి, 17 మంది నిందితులను అదపులోనికి తీసుకొని, 1300 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారా, 1930 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 47 మంది పై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మంది పై కేసులు నమోదు చేశారు.

ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 28 మంది పై కేసులు నమోదు చేశారు . ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 165 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,78,553 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,06,391 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపిఎస్., గారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు తమ పరిధిలో ప్రజలకు దిశా యాప్, సైబర్ నేరాలు, రహదారి భద్రత పై అవగాహన కల్పించారు



క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

# సమత కళాశాలలో కెరీర్ ఆపర్చునిటీ పై అవగాహన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమత కళాశాల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో కెరియర్ ఆపర్చునిటీస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా Prof. సంధ్య వాణి విచ్చేశారు. ఎంబిఏ, ఎం.ఎస్సి, (సిఎస్) మరియు బి.ఎస్సి, బి.కాం, బిబిఎ డిగ్రీ విద్యార్థులను ఉద్దేశించి తమ ఉపన్యాసంలో కెరియర్ పై అవగాహన ఎలా పెంచుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. మరియు డిగ్రీ చదివిన తర్వాత ఉద్యోగాలను ఎలా పొందాలో తెలియజేశారు. అనంతరం విద్యార్థుల యొక్క సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి సమత కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర, మరియు ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి .శ్రీనివాసరావు, బిఎస్సి హెచ్.ఓ. డి పద్మజ, బి. సి. ఎ హెచ్.ఓ.డి కె.దేవిక, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసింహగర్జన బీసీల పార్టీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నమ్మి అప్పలరాజు నేతృత్వంలో కొత్తగా బిసి ల పార్టీ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. కొత్తగా ఏర్పాటు కాబోతున్న ప్రజాసింహగర్జన బీసీల పార్టీ బడుగు జీవుల బాగుకోసం, అన్నదాతలు భరోసా కోసం, ఆడపడుచుల భద్రత కోసం యువతకు భవిత కోసం, అరాచక పాలనపై పోరు, దోపిడీ నేతలపై తిరుగుబాటు, రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కొత్తగా ఏర్పడిన పార్టీ ప్రజాసింహగర్జన జులై 23న గుంటూరు, విజయవాడల మధ్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా గ్రౌండ్లో లాంచింగ్ కాబోతున్న పార్టీని బలోపేతం చేయాలని ప్రజలంతా ఏకతాటిపై రావాలని నమ్మి అప్పలరాజు కోరారు.



# ఘనంగా హెచ్‌పీసీఎల్ 49వ స్థాపనా దినోత్సవం






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌కే తలమానికంగా ఉన్న హెచ్‌పీసీఎల్ విశాఖ రిఫైనరీ 49వ స్థాపనాదినోత్సవం సోమవారం నాడు ఘనంగా జరిగింది. హెచ్‌పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇన్‌ఛార్జ్ వి.రతన్‌రాజు 15వ తేదీన స్థాపనాదినోత్సవ వేడుకలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణన్ సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అందరూ చీఫ్ జనరల్ మేనేజర్లు, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్, రిఫైనరీ ఉద్యోగులు ఆనందంగా పాల్గొన్నారు. విశాఖ రిఫైనరీ ప్రాంగణంలోనూ యారాడ పార్కు, సీఐఎస్ఎఫ్ హౌసింగ్ కోలనీ మరియు హెచ్‌పీసీఎల్ ఆఫీసర్ల కోలనీలలో 2500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రోటరీ బ్లడ్‌బ్యాంక్ సహకారంతో రిఫైనరీ ఉద్యోగులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈడీ రతన్‌రాజు ప్రారంభించారు. 120 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాలను హెచ్‌పీసీఎల్ హౌసింగ్ కోలనీలలో యారాడ పార్కు మరియు వాల్తేరు పార్కులలో కూడా హెచ్‌పీ శక్తి మరియు హెచ్‌పీ స్త్రీ టీముల ద్వారా నిర్వహించగా సుమారు 100 మంది రక్తదానం చేశారు.

ప్రస్తుతం హెచ్‌పీసీఎల్ రిఫైనరీలో ఈ సంవత్సరాన్ని స్వర్ణోత్సవ సంవత్సరంగా పాటిస్తూ కొన్ని కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మెగా మెడికల్ క్యాంపులు, కంటి పరీక్షల క్యాంపులు నిర్వహిస్తారు. 50వేలకు పైగా మొక్కలను విశాఖ పరిసరాలలో నాటుతారు. మల్కాపురం పోలీస్‌స్టేషన్‌లో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తారు. గుల్లలపాలెం వుడాకోలనీలో నిర్వాసితుల సౌకర్యార్థం ఒక పార్కు నిర్మించబోతున్నారు అని హెచ్‌పీసీఎల్ పీఆర్వో ఎం.కాళి, సిఎస్సార్ సీనియర్ మేనేజర్ జి.కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.


దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్

విశాఖపట్నం మరియు హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న బల్క్‌డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు, శారీరక ధారుఢ్యం మరియు మంచి ఆరోగ్యం గల అభ్యర్థులు కావలెను.

2021 TO 2023 PASSED CANDIDATES

| Job Title | Qualification | Age | Stipend (P.M) |
| --- | --- | --- | --- |
| Trainee Supervisor / Graduate Apprentice | B.Sc. Chemistry | 21-25 yrs | Rs.18,000/- |
| | B.Pharmacy B.Tech (Chemical) | 21-25 yrs | Rs.20,000/- |
| | M.Sc. (Organic Chemistry/ Analytical Chemistry | 21-25 yrs | Rs.22,000/- |
| | M. Pharmacy (QA & RA) | 21-25 yrs | Rs.24,000/- |

గమనిక : పైన తెలిపిన కోర్సులు పూర్తి చేసిన మరియు ఆఖరి సంవత్సరము చివరి సెమిస్టర్ చదువుతున్న అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్టులలో పనిచేయవలసి ఉంటుంది.

| | |
| --- | --- |
| 18-07-2023 | SIR C R REDDY AUTONOMOUS (PG SEMINAR HALL) Beside APSRTC Bus Complex, Eluru |
| 19-07-2023 | SHRI VISHNU COLLEGE OF PHARMACY BHIMAVARAM |
| 20-07-2023 | SRI ASNM GOVT COLLEGE Near Fire Station, PALAKOLLU |

INTERVIEW TIME : 9:00 AM TO 2:00 PM

సదుపాయాలు : 1) బ్యాచ్‌లర్స్‌కు ఉచిత వసతి 2) ఉచిత యూనిఫాం 3) అర్హులైన వారికి PF, ESI ఇవ్వబడును, 4) భోజన ఖర్చులో రాయితీ


# ఘనంగా బాలభాను అర్చక సంఘం 16వ వార్షికోత్సవం



కశింకోట గురువుగారిని ఘనంగా సత్కరిస్తున్న సంఘం పెద్దలు.

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అరిలోవ, రవీంద్రనగర్ ప్రాంతాలకు చెందిన బాలభాను అర్చక, పురోహిత సంక్షేమ సంఘం 16వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నగరంలోని సవేరా ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. సుమారు 400 మంది అర్చక పురోహితులు ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ అర్చక సంఘాల ప్రముఖులు, సహస్ర విగ్రహ ప్రతిష్ఠాపనాచార్య శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి వేదం ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తుంటే సదరు ఆధ్యాత్మిక భారాన్ని దేశంలోని వేదపండితులు బాధ్యతగా మోస్తున్నారని, దేశ సేవలో తరిస్తున్నారని అభినందించారు. బాలభాను అర్చక పురోహిత సంఘం 50 మంది సభ్యులతో ప్రారంభమై 700 మంది వరకు తిరిగి వైదిక బలాన్ని ప్రతిబింబిస్తోందని, వైదిక శక్తి దేశానికి చోదక శక్తిగా వినియోగపడి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రస్థానం వైపు నడిపిస్తోందని చంద్రయాన్ విజయం ఇందుకు నిదర్శనమని అన్నారు. దేశ సంస్కృతిని అర్థం చేసుకొని మనసా, వాచా, కర్మణా దానిని పాటిస్తూ ఒక యోగి పుంగవుడు మాదిరిగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పరిపాలిస్తున్న తీరు దేశానికి ప్రపంచఖ్యాతి ఆర్జించి పెడుతోందని, హైందవాన్ని క్రైస్తవ మరియు మహమ్మదీయ దేశాలు గౌరవించడమే ఇందుకు తార్కాణమని, భరతమాత ముద్దు బిడ్డగా నరేంద్రమోదీ అందిస్తున్న సహకారాన్ని వేదపండితులు అందిపుచ్చుకొని లక్షలాదిగా వేద పండితులను అభివృద్ధిపరచి దేశంలో వేదఘోషను మిన్నంటేలా చేసి ప్రపంచమానవాళికి శాంతిసౌభాగ్యాలు కల్గించాలని పిలుపునిచ్చారు.

వేదపండితులు తమ పాండిత్యాన్ని త్రికరణ శుద్ధితో పదింతలు పెంచుకొని మంత్రోశ్చారణతో హైందవానికి జవసత్వాలు చేకూర్చాలని అభిలషించారు. బాలభాను అర్చక సంఘం ద్వారా బ్రాహ్మణ బాలురకు వేదవిద్యను అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని, అందుకు అవసరమైన ఆర్థికవనరులను సమకూర్చుకునేందుకు తాను కూడా సహకరిస్తానని చెబుతూ అప్పటికప్పుడు 50వేల రూపాయల విరాళాన్ని సంఘ అధ్యక్షులకు అందజేశారు. సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, పూర్వ అధ్యక్షులు పంతుల వెంకటరమణ తదితర పెద్దలు సంఘం యొక్క ఆశయాలను, చేస్తున్న కార్యక్రమాలను గురించి వివరించారు.

భారతీయ బ్రాహ్మణ కళ్యాణ మహాసంఘం దక్షిణ భారత ప్రాంత అధ్యక్షులు సూరంపూడి వీరభద్రరావు మాట్లాడుతూ బ్రాహ్మణులను వృత్తిపరంగా ఎవరైనా కించపరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని వారిపై చట్టబద్ధమైన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బ్రాహ్మణ సంఘాలు అన్ని ఒక్కటై, అత్యధిక బలమైన వ్యవస్థగా ఏర్పడాలని, అందుకు నగరంలో సుమారు 100 ప్రాంతీయ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, ఆయా కమిటీలలో చేరి పనిచేసేందుకు ఆసక్తిగలవారు తమను సంప్రదించాలని కోరారు.



సంఘం తొలి సభ్యులకు సత్కారం


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385.